హాస్టల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు కృషి చేయాలి




2లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 31 జనవరి 2024 | 16 పేజీలు


## అధికారం పోయాక పూలే గుర్తుకు వస్తున్నాడా..?



### పదేళ్ల కాలంలో ఎందుకు విగ్రహం ఏర్పాటు చేయలేదు


### శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత ఆపార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయాక ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలసి నివాళులు ఆర్పించారు.

2లో...

## ఉద్యోగుల బదిలీలకు

# జాబితాలు సిద్ధం



జగిత్యాలబ్యూరో,ప్రభాతవార్త: ఎన్నికలు సమీపిస్తున్నాయంటే బదిలీలు నిర్వహించడం సర్వసాధారణం. మూడు, నాలుగు సంవత్సరాలు ఒకే చోట పనిచేసే వారిని ఎన్నికలు జరిగే ముందు బదిలీ చేయడం జరుగుతుంది. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అధికారులు బదిలీల ప్రక్రియను నిర్వహిస్తుంటారు. ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్న అధికారులను ఎన్నికల ముందు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బదిలీ చేస్తారు. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరులో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఈలోపే ఉద్యోగుల బదిలీలు చేసేందుకు కసరత్తు ప్రారంభమైంది. ఆయా జిల్లాల స్థాయిలో అధికారులు జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

**ఎన్నికల నేపథ్యంలో బదిలీలకు కసరత్తు**

**నోటిఫికేషన్ జారీ లోపే బదిలీలు చేసే అవకాశం**

2లో..

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఎస్‌డిఎఫ్, డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్, సిబిఎఫ్ పనులపై సమీక్ష



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎస్‌డిఎఫ్, డిఎంఎఫ్‌టి, సిడిపి, సిఎస్ఆర్, సిబిఎఫ్ అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

## జిల్లాలో భూఅక్రమాలపై ఉక్కుపాదం

2లో..



2లో...

- ఆధారాలతో ఫిర్యాదు వస్తే జిల్లా కలెక్టర్, ఎస్పీలు చర్యలు తీసుకోవాలి
- సెస్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- అధికారులు నేతన్నలలో మనోధైర్యం నింపాలి
- వచ్చే వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండ ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త : జిల్లాలో భూ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని జిల్లా యంత్రాగానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖిమ్యానాయక్, జిల్లా పారెస్ట్ అధికారి బాలమని, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు.

# ఉద్యోగుల బదిలీలకు జాబితాలు సిద్ధం

మొదటి పేజీ తురువాయి..

స్వంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న వారి జాబితాలను కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సైతం విడుదల చేసిన నేపథ్యంలో బదిలీలు చేసే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత ఎన్నికల్లో పలు ఆరోపణలు, పిర్యాధులు ఎదుర్కొన్న అధికారులు, జూన్‌లోగా పదవీ విరమణ చేయనున్న అధికారులతో పాటు పలువురి జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఆయా జిల్లాల్లో ఎంత మంది బదిలీలకు అర్హులవుతారో తేలుస్తున్నారు. మూడేళ్లుగా కీలక పోస్టుల్లో విధులను నిర్వహిస్తున్న అధికారుల జాబితాలను సైతం రూపొందిస్తున్నారు. వ్యవసాయ శాఖలో డిఎవో, పంచాయతీరాజ్‌శాఖలో డిఆర్‌డివో, రెవిన్యూ శాఖలో ఆర్‌డీవోలు, జిల్లా పరిషత్ సీఈవోలు, స్కూల్ ఎడ్యుకేషన్‌లో డీఈవోలు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు డిఆర్‌డిఎలో ఈజీఎస్ ఏపిడి, స్టేట ఆడిట్ డిపార్టుమెంట్‌లో జిల్లా ఆడిట్ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, మైన్స్ అండ్ జియాలజిలో జిల్లా అధికారి, ప్లానింగ్ డిపార్టుమెంట్‌లో జిల్లా ప్లానింగ్ అధికారి, ఆర్‌అండ్‌బిలో ఈఈ, డీఈలు, ఎస్సీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్‌లో డీఎస్‌సిడివో, జిల్లా సో ర్ట్స్ అధికారి తదితర అధికారులను బదిలీ చేసేందుకు జాబితాలను రూపొందిస్తున్నట్లు సమాచారం. ముందుగా మూడేళ్లు ఒకే చోట పనిచేసే సర్వీస్ కాలాన్ని పరిగణనలోకి తీసుకోవడంతో పాటు స్వంత జిల్లాల్లో పనిచేస్తున్న వారికి స్థాన చలనం కలిగించనున్నారు. స్వంత జిల్లాల్లో పనిచేస్తున్న అధికారుల జాబితాలను సైతం సిద్ధం చేశారు. ఈజీఎస్ ఏపిడి, హార్టికల్చర్, సెరికల్చర్ విభాగాల్లో జిలాల హార్టికల్చర్ అధికారి, జిల్లా సంక్షేమ విభాగంలో డిడబ్ల్యువో, జిల్లా గ్రామీణాబివృద్ది శాఖలో డిఆర్‌డివోలు తదితరులు ఉన్నారు. జూన్ మాసంలో పదవీ విరమణ చేయనున్న వారిని బదిలీల నుండి మినహాయించున్నారు. గతంలో ఎన్నికల విధుల్లో ఆరోపణలు ఎదుర్కొన్న అధికారులకు విధులు అప్పగించకుండా చర్యలు తీసుకుంటున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను వెనక్కి పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఫిబ్రవరి 15లోపు బదిలీలు చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గ్రామపంచాయితీల సర్పంచ్‌ల పదవీ కాలం నేటితో ముగియనుంది. ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్ అధికారులనే నియమించేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్‌లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. గెజిటెడ్ అధికారులనే ప్రత్యేక అధికారులుగా నియమించడానికి ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించింది. మండల పరిషత్ అధికారులు, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వ్యవసాయశాఖ అధికారులు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, తహసీల్దార్లు, గెజిటెడ్ హెడ్మాష్టర్లు, పంచాయితీరాజ్ శాఖ సహాయ ఇంజనీర్లు తదితరులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. కొరత ఉన్నచోట రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్‌లో పనిచేసే సూపరింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, హెడ్మాష్టర్లు, స్కూల్ అసిస్టెంట్లను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పేర్లను పరిగణనలోకి తీసుకోవడం లేదు. టైపిస్టులు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులను ప్రత్యేక అధికారులుగా నియమించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. నేడు ప్రత్యేక అధికారులకు ఆర్డర్లు జారీ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీ హడావిడి ప్రారంభమైంది. అంతే కాకుండా ప్రత్యేక అధికారుల పరిపాలన అమలులోకి రానుంది.

# హాస్టల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు కృషి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ హాస్టల్‌లో విద్యఅభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన కనీస మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ అధికారులతో జిల్లాలోని హాస్టళ్ల నిర్వణపై అదనపు కలెక్టర్ బిఎస్ లత, దివాకర్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోజనం, ఇతర వసతులతో పాటు నాణ్యమైన విద్య అందించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని, వారికి వ్యక్తిగత పరిశుభ్రత, మోటివేషన్ తరగతులు నిర్వహించాలని అన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా హాస్టల్ వసతి గృహా అధికారులు, ప్రిన్సిపాల్ల్ కృషి చేయాలని కలెక్టర్ అదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# జిల్లాలో భూఅక్రమాలపై ఉక్కుపాదం

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014కు ముందు ప్రభుత్వ భూమిగా రికార్డ్‌లో ఉండి ఆ తరువాత అన్యాక్రాంతం అయిన భూములపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్యాక్రాంతం అయిన భూములను భూబకాసురుల కబంద హస్తాల నుంచి విడిపించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను ఆదేశించారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాదీనం చేసుకుని విద్యా సంస్థల నిర్మాణాలు, ప్రభుత్వ అవసరాల కోసం ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాలో బిడ్డ పెల్లి కోసమో, తమ బిడ్డల ఉన్నత చదువుల కోసమో ముందు చూపుతో పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేసిన ప్లాట్‌లను సైతం రాజకీయ పలుకుబడి, అధికారుల అండతో కబాకోరులు కైంకర్యం చేసిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు భూములను కూడ ఎవరైనా అక్రమంగా ఆక్రమించుకున్నట్లు స్పష్టమైన ఆదారాలతో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కబ్జాదారుల ఆధీనంలోని భూములన విడిపించి నిజమైన యజమానులకు వాటిని అప్పగిస్తామని తెలిపారు. భూకబ్జాదారులపై కూడ కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చూస్తామని తెలిపారు. సెస్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని తెలిపారు. సెస్‌లో ఆలసత్వం, అక్రమాలపై ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వం ఉపేక్షించేదిలేదన్నారు. సెస్‌లో జరిగిన అక్రమాల గురించి ప్రజలు ఏదైనా సమాచారం ఉంటే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల దృష్టికి ఆదారాలతో తీసుకువస్తే బాద్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిరిసిల్ల నేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాలుగా వెన్నుదన్నుగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం ఇప్పటికే కూలంకషంగా లోతుగా చర్చించిందన్నారు. సిరిసిల్ల నేతన్నలకు 365 రోజులు పని కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. బతుకమ్మ చీరలతో పాటు పాలి కాటన్ ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్‌లు ఇవ్వనుందన్నారు. వస్త్ర తయారీకి అవసరమైన యారన్ ప్రభుత్వమే సరపరా చేయనుందన్నారు. వర్కర్ టూ ఓనర్ పథకానికి లబ్దిదారులను గుర్తించేందుకు యజమానులు, ఆసాములు కాకుండ క్షేత్రస్థాయిలో కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి చర్చింఇ వారి అభిప్రాయాలను తీసుకోవాలని సంబందిత అధికారులను మంత్రి ఆదేశించారు. టెక్స్‌టైల్ పార్క్‌లో 2014కు ముందు 119 పవర్‌లూం యూనిట్‌లు ఉండగా 2023 నాటికి 60కి తగ్గాయని అధికారుల నివేదికలు చెబుతున్నాయని మంత్రి తెలిపారు. దీనిని బట్టి వస్త్ర పరిశ్రమ బలోపేతానికి ఎవరు అండగా నిలిచారో అర్థం చేసుకోవచ్చున్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారులు కూడ క్షేత్రస్థాయిలో నేత కార్మికులలో మనోధైర్యాన్ని నింపేందుకు కృషి చేయలన్నారు. వచ్చే వేసవి కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, మిషన్ భగీరథ అధికారులను మంత్రి పొన్నం ప్రబాకర్ ఆదేశించారు. జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదు కావడం, జల వనరులలో నీటినిలువ తక్కువ ఉండడం వలన వచ్చే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సోర్స్, స్టోరేజ్ సిస్టమ్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లను పునసమీక్షించి సోర్స్ పాయింట్ నుంచి ఎండింగ్ పాయింట్ వరకు మిషన్ భగీరథ అధికారులు పంచాయితీ రాజ్, ఆర్‌అండ్‌బి, మున్సిపల్ అధికారులు మూడు రోజుల్లోగా ఎక్సర్‌సైజ్ పూర్తి చేయలన్నారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా అన్ని గ్రామాలకు నిరంతరాయంగా జరిగేలా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అధికారం పోయాక
# పూలే గుర్తుకు వస్తున్నాడా..?

మొదటి పేజీ తురువాయి..



ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు అసెంబ్లీ అవరణలో ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి ఎందుకు ముందుకు రాలేదన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్ నాయకురాలు అసెంబ్లీ అవరణలో ఫూలే విగ్రహాన్ని ఏర్పాటుచేయాలనే రాజకీయ ఎత్తుగడ వేస్తున్నారని ఆయన అన్నారు. 10 సంవత్సరాలు బిఆర్‌ఎస్ పార్టీ ప్రభుత వ్ం అధికారంలో ఉన్న సమయంలో అసెంబ్లీ అవరణలో ఫూలే విగ్రహాని న్ ఏర్పాటు చేయాలని ఎందుకు కోరలేదన్నారు. ఆనాడు ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే అడ్డుకున్న పార్టీలు ఏమైన ఉన్నాయా అన్నారు. కేవలం రాజకీయంగా పబ్బం గడుపుకోవటానికి మా త్రమే అసెంబ్లీ ఆవరణలో ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఎవరెన్ని రాజకయాలు చేసినా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోల అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామాకంపైన మాజీ మంత్రి కెటిఆర్‌ఎస్ తప్పుగా మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. ఎమ్మెల్సీల నియామాకం పట్ల గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపపట్టడం సరికాదన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** దేశ స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ గాంధీ వర్ధంతి సందర్బంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రెండు నిముషాల పాలు పోలీస్ అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. దేశం కోసం, ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్య పోరాటంలో పాలు పంచుకొని తమ ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగ ఫలింతంగానే నేడు మనమంతా ఫలాలను అనుభవిస్తున్నామని అధికారులు అన్నారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవటం దేశ పౌరులుగా మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు భీమ్ రావు, జానార్ధన్ రెడ్డి, ఎఓ అమర్నథ్, ఆర్‌ఐలు జానీమీయా, రామకృష్ణ, వేణు, ఆర్‌ఎస్‌ఐలు, డిపివోలు సాయుధ దళ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్‌డిఎఫ్, డిఎంఎఫ్‌టి, సిడిపి, సిఎస్‌ఆర్, సిబిఎఫ్ ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇక నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ నిర్వహించి, పురోగతి సమీక్షించడం జరుగుతుందని, ఇప్పటి వరకు ప్రారంభం కాని పనులతో అత్యంత అవసరమైన పనులను అధికారులు గుర్తించి, వెంటనే ప్రారంభం చేసి, రాబోయే సమావేశం నాటికి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే సమావేశానికి అధికారులు ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు, ఆ పనులు పూర్తయ్యే తేదీని తెలియజేస్తూ రిపోర్టు సమర్పించాలని, జిల్లా వ్యాప్తంగా వాటర్ లాగింగ్ జరగకుండా అవసరమైన చోట్ల రోడ్డు నిర్మాణ పనులుచేపట్టాలని, వైకుంఠ ధామానికి రోడ్డు మార్గం ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్‌డిఎఫ్, డిఎంఎఫ్‌టి, సిడిపి, సిఎస్‌ఆర్, సిబిఎఫ్ నిధుల కింద మంజూరు చేసిన పనుల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ బి.గిరీష్ బాబు, పంచాయతీ రాజ్ శాఖ ఎస్‌ఈ సిహెచ్.రషీద్, ఈఈ ఆర్‌అండ్‌బి సి.రాములు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీపై సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి వారం రోజుల పాటు మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు అన్ని గనులలో ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు, అలాగే మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు వివరించే విషయాలపై టీం సభ్యులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ఉత్తమ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుంచి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకొని కార్యాచరణ రూపొందించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టీం సభ్యులు ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, ఏరియా రక్షణాధికారి బచ్చ రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర తదితరులున్నారు.



## బండపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి



– వ్యవసాయ శాస్త్రవేత్త ఎల్లారెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త.

బండపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త (ఎన్ఆర్ఐ) గడ్డం ఎల్లా రెడ్డి అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గడ్డం ఎల్లా రెడ్డి తన తల్లిదండ్రులు గడ్డం చిన్న రాఘవ రెడ్డి లలితవ్వ స్మారకార్థం ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం, విద్యార్థుల ఆట స్థలం కోసం 5 ఎకరాల క్రీడా స్థలం కొనుగోలు, ప్రభుత్వ ఉప ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయగా, గ్రామానికి వచ్చిన ఎల్లారెడ్డిని గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిని గ్రామంలో డప్పుచప్పుళ్లతో ఊరేగించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేసి, ఎల్లారెడ్డిని శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన, చదువునిచ్చిన ఉన్న ఊరును ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. గ్రామ అభివృద్ధికి ఎప్పటికీ కృషి చేస్తానని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు బెంచీలు, టీవీని అందజేస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాన్ని సందర్శించి, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ న్యాత విజయ జార్జి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ ఎల్లారెడ్డి గ్రామ అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం శ్రీనివాస రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ లక్ష్మణ్ గౌడ్, ఎల్లా రెడ్డి సోదరులు శ్రీధర్ రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, నాయకులు లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, అంబాల దాసు, గడ్డం కరుణాకర్ రెడ్డి, బింగి స్వామి, కుమ్మరి దయాకర్, ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి, అమృత లాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రధానోపాధ్యాయులు శంకర్

చందుర్తి, ప్రభాతవార్త.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు బొజ్జరాపు శంకర్, చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ చేతుల మీదుగా విద్యార్థులకు క్రికెట్ క్రీడా సామగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెడితే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పులి నారాయణ, మేడిశెట్టి మధు, నక్క యాకోబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జంతువుల సంరక్షణ, వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**- ప్రతీ ఒక్కరిపై బాధ్యత ఉంది: అదనపు కలెక్టర్**

కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:



జంతువులను సంరక్షిస్తూ వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మార్కెటింగ్, పంచాయతీరాజ్, విద్యా, సమాచార, పశుసంవర్ధక శాఖలు, జంతుహింస నివారణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జనవరి 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జీవాల సంరక్షణ, మనుగడపై ప్రజలకు అవగాహన కోసం జంతు సంరక్షణ పక్షోత్సవాలను నిర్వహించినట్లు చెప్పారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. పోలీస్, అటవీ, వెటర్నరీ, మార్కెటింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తనిఖీలు చేపట్టాలని సూచించారు. అనంతరం జంతువుల సంక్షేమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డీపీఆర్‌వో శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి ఆలీం, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, విద్యా, పంచాయతీ రాజ్, పశుసంవర్ధక శాఖ అధికారులు, కమిటీ సభ్యులు అన్నపూర్ణ గోసంరక్షణ సమితి అధ్యక్షుడు ఆంజనేయశర్మ, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనివాసనగర్ విద్యార్థులు కరాటేలో ప్రతిభ

ఖమ్మం విద్యావిభాగం,జనవరి 30, ప్రభాతవార్త :

ఖమ్మం శ్రీనివాసనగర్‌లోని రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు కరాటేలో ఘనత సాదించారు. గత ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన (క్యోండో) కరాటే పోటీలలో రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. వీరిలో నేహ ఉజ్వల్ స్వారి ంగల్ అండర్ 14సంవత్సరాల విభాగంలో ప్రథమ స్థానం దక్కిం చుకోగా, కటాస్‌లో అప్పారి నేహ ఉజ్వల్, బుడ్డి యశ్వంత్ ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. దీనికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు హార్షీ, డా॥ సుమన్ తల్వార్, చైర్మన్ కె సంపూర్ణం, షహీన్నారు, సి అమ ర్సింగ్ (టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్) వీరికి బహుమతుల ప్రదానం చేస్తూ పాఠశాల యొక్క ఔన్నత్యాన్ని కూడా ప్రశంసించారు. రెజొనెన్స్ పాఠశాల కరాటే మాస్టర్ ఆరీఫ్ ఆధ్వర్యంలో శిక్షణలో విద్యార్థులు వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమలు విద్యార్థులను అభినందించారు.




# నేరాలు-దారుణాలు

## ఓసిపి 3 సిహెచ్‌పిని సందర్శించిన జిఎం సేఫ్టీ కార్పొరేట్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3 సిహెచ్‌పిని అధికారులతో కలిసి జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురువయ్య మంగళవారం సందర్శించారు. సిహెచ్‌పిలో బొగ్గు రవాణాను ముందుగా సమీక్షించారు. అనంతరం ఓసిపి 3 సిహెచ్‌పిలో రక్షణతో ప్రమాదాలు తగ్గించుటకు సురక్షితమైన పని విధానాలు, రక్షణ సూత్రాల అమలు, రక్షణ పరికరాలు ధరించడం, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు తదితర రక్షణ పరమైన బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి కర్తవ్య నిర్వహణలోపాటించాల్సిన రక్షణ సూత్రాలు తప్పకుండా పాటించాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, మేనేజర్ డి.రమేష్, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, ఓసిపి 3 సిహెచ్‌పి అధికారులు తదితరులున్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతిపితకు ఘన నివాళి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మ గాంధీ వర్ధంతిని స్థానిక గాంధీ నగర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం స్వేచ్ఛ సమానత్వం కోసం ఈ దేశ దాస్య శ్రుంకలాలను రవి అస్తమించిన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తన అహింస ద్వారా ఈ దేశాన్ని ఏకతాటికి తెచ్చి ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు జాతిపిత మహాత్మ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల సదానందం, శనిగరం తిరుపతి, కిషన్ నాయక్, లక్ష్మణ్ రావు, సారయ్య నాయక్, పూజారి రాకేష్, మెరుగు రాజేశం, శంకర్ నాయక్, దేవయ్య, మాస్ తిరుపతి, చంద్రమొగిలి, అనిల్, రమేష్, శేఖర్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన సుతారి లచ్చిరెడ్డి (55) అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం జోగాపూర్ అనుబంధ గ్రామం గుడిపేట శివాజీ విగ్రహం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తలకు గాయాలతోపాటు శరీర భాగాలు కూడా గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతుడికి భార్య సరవ్వ, కుమారుడు తిరుపతి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించి, కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## మహాత్మునికి ఘన నివాళులు



కోరుట్ల, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మ గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు ఘన నివాళులర్పించారు. నియోజకవర్గ కేంద్రంలోని జువ్వాడి భవన్‌లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ అహింస పద్ధతుల్లో పోరాడి దేశానికి స్వతంత్రము తెచ్చారన్నారు. మహాత్మ గాంధీ శాంతి సిద్ధాంతము ప్రపంచ ప్రఖ్యాతి గాంచిదన్నారు. సత్యమే జీవితం, అహింస పరమ ధర్మం, శాంతి వంటి సిద్ధాంతాలు మనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, మచ్చ కవిత, నయీం, నర్సయ్య, సత్యనారాయణ, దశరథం, రంజిత్, అమరేందర్, భూమయ్య లక్ష్మీనారాయణ, రత్నాకర్, సత్యపాల్, వెంకటస్వామి, లక్ష్మణ్, గంగన్న, చారి, సందీప్, అజయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీ ఏర్పాటు పట్ల హర్షం



కోరుట్ల, ప్రభాతవార్త

నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ ఏర్పాటు పట్ల తెలంగాణ రైతు ఐక్యవేదిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి అన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బోదన్, ముత్యంపేట్, ముంబోజిపల్లిలోని షుగర్ ఫ్యాక్టరీలు మూసివేశారని, ఈ ఫ్యాక్టరీలను తెరుపించాలిన ధర్నాలు, రాస్తారోకో, పాదయాత్రలు, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కా ర్యక్రమాలు రైతులు చేపట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు సీయం రేవంత్‌రెడ్డి చొరువ చూపి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చైర్మెన్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరరాజనర్సింహ కోచైర్మెన్, సభ్యులుగా జీవన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రోహిత్‌రావు, చంద్రశేఖర్‌లను నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు.

## రైతులందరికీ సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి హుస్సేన్ మియా వాగును ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా జెసిబిల ద్వారా ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతులు చేస్తూ రైతులందరికీ నీరందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. హుస్సేన్ మియా వాగులోకి ఎస్సారెస్పీ నీటిని ఎల్లప్పుడూ విడుదల చేసే విధంగా ప్రత్యేక కాల్వను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రైతులు తమ పంట పొలాల్లో తీసిన కలుపు చెత్తను కాలువల్లో పడేయకుండా చూడాలని కోరారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ప్రత్యేక జీవో తీయించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతులెవరు అధైర్య పడవద్దని రైతులందరికీ సాగునీరు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, ఎండి కలిముద్దీన్ సజ్జు, తుల మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్పర్శ్ -కుష్టు వ్యాధిపై అవగాహన



రాయికల్, ప్రభాతవార్త

కుటుంబంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయినా, మచ్చలు ఉండి వాటిని తాకినపుడు, వాటిపై నొప్పి కలిగించినా, తెలియకపోయినా, కుష్టు వ్యాధి కారణంగా కనిపించే అంగ వైకల్యం ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహించాలని రాయికల్ బస్తీ దవాఖానాలో అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనురాధ, నర్సింగ్ వసంత, అంగన్‌వాడీలు వనిత, ర జిత, లావణ్య, ఆశాలు వసంత, విజయ, జమున, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో వీడ్కోలు వేడుకలు




కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని జీఎస్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నలువాల శేఖర్‌రెడ్డి, ముసిపట్ల రాజేందర్, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మున్సిపాల్ పారిశుద్ధ కార్మికులకు పరామర్శ




కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. కార్మికులను సమస్యలను త్వరలోనే పరిష్కరించి, న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు ఆడెపు మదు, సంగ లింగం, వీరబత్తిని దశరథం, కొమురయ్యలతో పాటూ కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ రైస్ డే నిర్వహించిన అధికారులు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి గ్రామంలో మంగళవారం అధికారులు సివిల్ రైస్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జావిద్ పాషా మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్, రెవెన్యూ సిబ్బంది నర్సింగ్ విఆర్‌ఏ దాసరి విష్ణు, గ్రామస్థులు అడిగొప్పుల మోహన్, శ్రీనివాస్ ఉన్నారు.






## వరి,మిర్చి పంటల పరిశీలించిన అధికారులు



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని సంగెం, నాగులపేట, చిన్నమెట్‌పల్లి గ్రామాలలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు గొన్య నాయక్, బలరాం, రవి మండల వ్యవసాయ అధికారి నాగమణి వరి, మిర్చి పంటలను పరిశీలించారు. యాసంగిలో కాండం తొలిచే పురుగు ఉధృత ఎక్కువగా ఉంటుందిని. చిరుపొట్ట దశలో కనిపిస్తే కోరేజన్ ఏకారనికి 60ఎంఎల్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు నరేష్, సంధ్య, సర్పంచులు నర్సయ్య, భాస్కరెడ్డి, గంగరాజు, ముత్తయ్య, రైతులు తిరుపతి, రాజన్న, కమలాకర్, చంద్రశేఖర్, గణేష్, ఏకాంబర్, పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

### మల్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలో మాజీ జెడ్పిటిసి, లంక సదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు సర్పంచ్ లంక రాజేశ్వరి సదయ్యలు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్థులు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, మంచిర్యాల మాజీ గ్రంథాయ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట ప్రవీణ్, కుర్మపల్లి సర్పంచ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకురి మధు, ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి మల్లేష్, జిల్లా కో కన్వీనర్, ఎస్సీ, ఎస్టీ యూనియన్ సంఘం అధ్యక్షులు ఆకునూరి బలంకుస్, ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, ఎండి మునీర్, మాస్టీన్ సంఘం జిల్లా అధ్యక్షులు దంతాలపల్లి ధర్మయ్య, ఎంపీటీసీ గడ్డం రామచంద్రం, మంథని జడ్పిటిసి తగరం సుమాలత శంకర్‌లాల్, ఎస్సై టి. శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల రాజేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు దుర్గం మల్లేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పుల్లూరి సాగర్, ఉపసర్పంచ్ విజయ సంజీవరెడ్డి, గ్రామ వార్డ్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, జనవరి 30 – ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. భారతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని, దేశ సమూపార్జన కోసం అమరులైన ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్థం జాతిపిత గాంధీ వర్థంతి జనవరి 30న అమర వీరుల దినోత్సవంగా జరుపుకుంటు న్నామని అన్నారు. స్వాతంత్ర్య సాధనలో మహాత్మాగాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, డీసీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# డిపెండెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటి..?

**- జూనియర్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**

**కొత్తగూడెం, జనవరి 30 – ప్రభాతవార్త:**

సింగరేణిలో ఎన్నికల కారణంగా నిలిచిపోయిన కారుణ్య నియామకాలు, ఎక్స్‌టర్నల్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి ప్రరధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా అన్‌పిట్ అయిన కార్మికుల స్థానంలో డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వాలని, అదే విధంగా నియామక పత్రాలు అందజేసి రెండు రోజులు విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవానలి కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిరగపు నిరంజన్‌కుమార్, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి



**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల అధికారి జీనుగు మరియన్న కలిసి ఆయిల్ పామ్ సాగు, మార్కెట్‌లో వాటి డిమాండ్‌పై చర్చించారు. రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఎక్కువ దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే పాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ అధికారి ఆకుల బాలకృష్ణ, సముద్రాల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



**కొత్తగూడెం, జనవరి 30 – ప్రభాతవార్త:**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్కకు, హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌లకు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షుడు రాజేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందించారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం డీఎంహెచ్‌వోగా ఉన్న జేవీఎల్ శిరీష గతంలో భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్‌వోగా పనిచేసిన సమయంలో ఆమె పాల్పడిన అవినీతి అక్రమాలపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె సివిల్ సర్జన్ స్పెషలిస్టు ఖమ్మం జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అధికారిగా పనిచేస్తున్నారని, ఆమె ఉన్నత సామాజిక వర్గానికి చెందినందున ఆమె ఆర్థిక బలం, సొంత సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నాయకుల అండ దండ



లతో అడ్డుపెట్టుకొని అప్పటి హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సహాయ సహకారంతో భారీ స్థాయిలో ముడుపులు చెల్లించి డీఎం హెచ్‌వోగా కొనసాగు తున్నారని ఆరోపించారు. ఈ విషయాలపై విచారణ జరిపించి అర్హులైన వారికి డీఎం హెచ్‌వోగా అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కేశవ్ నాయక్, నందు నాయక్, సురేష్ నాయక్, రాందాస్ నాయ క్, అశోక్ నాయక్, ప్రేమ్ నాయక్, కిషోర్ నాయక్, మోహన్ నాయక్‌లు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-భద్రాచలం ఎంవీఐ తిరుపతి**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 30 :**

ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని భద్రాచలం మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో 35వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలన్నారు. సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవచ్చున్నారు. ప్రతి వాహనానికి రేడియం స్టికర్స్ ఏర్పాటు చేసుకోవాలని, ఆటో డ్రైవర్లు తన సీటు పక్కన ఎవరిని కూర్చోబెట్టుకోవద్దని కోరారు. వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వెంట ఉండాలని సూచించారు. ఈ నెల 15 నుండి వచ్చే నెల 14 వరకు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# మైనర్ బాలికపై అత్యాచారం

**నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

ధర్మపురి – ప్రభాతవార్త : ధర్మపురికి చెందిన ఓ మైనర్ బాలికపై యువకుడు అత్యాచారానికి పాల్పడగా నిందితుడిపై పోలీసులు పోక్సో కేసూ నమోదు చేశారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురికి చెందిన ఓ మైనర్ బాలికపై ధర్మపురికి చెందిన కొల్లూరి అర్జున్ అనే యువకుడు అత్యాచారానికి పాల్పడగా బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదుపై డిఎస్పీ వెంకటస్వామి విచారణ చేపట్టారు. నిందితుడిపై పోక్సో కేసూ నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ దత్తాత్రి తెలిపారు.

# ఘనంగా కేజీఆర్ వార్షికోత్సవ వేడుకలు



జగిత్యాల టౌన్ ప్రభాతవార్త : జగిత్యాల జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ అయినా కేజీఆర్ హై స్కూలులో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సహంగా పాల్గొన్నారు. కరెస్పాడెంట్ గంగారెడ్డి, డైరక్టర్ గోవర్ధన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలుగుబంటిని పట్టుకునేందుకు నాలుగు టీములు ఏర్పాటు చేశాం : ఎఫ్‌డీవో

**చంద్రుగొండ, జనవరి 30 – ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండలంలో అటవీ ప్రాంతం నుంచి జనవాసంలోకి వచ్చిన ఎలుగుబంటిని పట్టుకునేందుకు నాలుగు టీములను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎఫ్‌డీవో కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎలుగుబంటి దాడి చేసిన సంఘటనపై ఎఫ్‌డీవో కోటేశ్వరరావు మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. దారి తప్పి అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన ఎలుగుబంటి విషయంలో ప్రజలు నాలుగైదు రోజులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత ప్రజలు ఒంటరిగా పంట పొలాలకు వెళ్లవద్దని, కనీసం ఐదుగురు వ్యక్తులు గుంపులుగా కర్రలు పట్టుకొని వెళ్లాలన్నారు. తెల్లవారు జామున పొగమంచు కురుస్తుందని, ప్రజలు ఉదయం పది గంటల వరకు పంటపొలాల వద్దకు వెళ్లవద్దన్నారు. ఎలుగబంటిని చూసి పరిగెత్తినా అది పరిగెడుతుందని, చెట్లు ఎక్కుతుందని అన్నారు. గ్రామశివార్లలో విద్యుత్ లైట్లు, వెలిగేలా చూసుకోవాలన్నారు. విద్యుత్ వెలుగూరు ఉంటే ఎలుగువంటి గ్రామాల్లోకి రాదన్నారు. ఎలుగుబంటిలో గాయపడ్డ వ్యక్తులకు వైద్య ఖరునచల నిమిత్తం తక్షణ సాయం కింద రూ.10 వేలు ఇస్తామన్నారు. అలాగే వారికి వైద్య సహాయం కోసం అటవీశాఖ ద్వారా రూ.లక్ష వరకు వెచ్చిస్తామన్నారు. అటవీ జంతువుల వల్ల వైకల్యం కలిగితే వారికి రూ. లక్ష ఇస్తామన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం అందజేస్తామని, ఎక్కడైనా ఎలుగుబంటి కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎలుగుబంటి కనరిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, దాన్ని ఎట్టి పరిస్థితుల్లో చంపవద్దని సూచించారు.



# పౌర హక్కుల దినోత్సవం వద్దన్న ప్రజలు

**ఎగ్లాస్‌పూర్‌లో ఘటన**

**అధికారుల డుమ్మ పై ఆగ్రహం**

**అన్ని శాఖల అధికారులు హాజరు కాని వైనం**

**సమస్యలు పరిష్కరించని కార్యక్రమం ఎందుకన్న స్థానికులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

పౌరహక్కుల దినోత్స వానికి అధికారులు రాకపోవడంతో ప్రజలు బహిష్కరించారు. ప్రభుత్వం దళితులకు జరుగుతున్న అన్యాయాలు, అంటరానితనం, దేవాలయాల్లోకి ప్రవేశ నిరాకరణ లాంటి కార్యక్రమాలు జరుగుకుండా నివారించేందుకు ప్రతి నెల చివరాఖరున పౌరహక్కుల దినోత్స వ కార్యక్రమం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరై, దళితులు గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను విని, అక్కడిక్కడే పరిష్కారించాల్సి ఉంటుంది. కానీ కేవలం రెవెన్యూ, పోలీస్‌శాఖ వారు మాత్రమే హాజరు కావడం, ఇందులో కూడా ఆర్‌ఐ,హెడ్‌కానిస్టేబుల్ స్థాయి అధికారులు పాల్గొనడం అనవాయితీగా వస్తుంది. దీంతో ఈ కార్యక్రమం పట్ల దళితులు,స్థానికులు నమ్మకం సన్నగిల్లింది. అందులో భాగంగా కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్స వ కార్యక్రమాన్ని స్థానికులు బహిష్కరించారు. ఎందుకంటే ఆర్‌ఐ రజినీ వచ్చి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, గ్రామ పంచాయతీ అవరణలో నిర్వహించడంతో దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకంటే మిగితా శాఖల అధికారులు ఎందుకు రాలేదనీ, అంతేకాకుండా తహసీల్దార్ రాకుండా ఆర్‌ఐ ఎందుకు వచ్చినట్లు దళితులు నిలదీశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్సై, ప్రజాప్రతినిధులు, దేవాదాయశాఖ, సాంఘిక శాఖ, దళిత సంక్షేమ సంఘాలు, మత ప్రముఖులతో పాటు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్న అన్ని శాఖల మండలాధికారులు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ కేవలం రెవెన్యూ ఆర్‌ఐతో ప్రతి నెల ఆయా గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించి,మమా అనిపిస్తున్నారు. దీంతో దళితులకు జరిగే అన్యాయాల పై, ఎవరితో మొరపెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని బహిష్కరించడం జరిగిందని స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా అన్నిశాఖల అధికారులు కార్యక్రమానికి హాజరైతేనే సివిల్స్ రైట్స్ డేను నిర్వహించాలని దళితులు డిమాండ్ చేస్తున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు మాట్లాడుతూ చెరుకు ఫ్యాక్టరీ పున:ప్రారంభంపై కాంగ్రెస్ ప్రభుత్వం కమిటి వేయడం హర్షణీయమని ఇందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే పునరుద్దరణ కోసం కమిటి సభ్యులు తొందరగా నిర్ణయం తీసుకుని నూతన ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అలాగే ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కమిటికి పూల స్థంభంగా నిలిచినందుకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, పునరుద్దరణ కమిటి అధ్యక్షుడు గురిజెల రాజరెడ్డి, న్యాయవాది బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి గొల్లపల్లి రామగౌడ్, సామ గంగారెడ్డి, నవనంది లింబారెడ్డి, నవీన్, వెంకట్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీకి ఘన నివాళులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురష్కరించుకుని మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గాంధీ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్జ జువ్వాడి నర్సింగరావు భవన్‌లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జువ్వాడి నర్సింగరావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి సంఘ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పెషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని స్థానిక కా ంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అనుసరించిన విధానాలు దేశానికి ఎంతో మేలు చేశాయాని, శాంతి, అహింస వంటి అయుధాలను ధరించి ప్రపంచ శాంతికి ఒక దికూ ్సచిగా నిలిచారాని తెలిపారు. గాంధీ అడుగుజాడల్లో యువత నడవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, కూన రాకేష్, రాములు మామిడి రాజశేఖర్, గణేష్, నరేష్, శ్రీకాంత్, కనుక దినేష్, తిపి ్పరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, పిప్పెర రాజేష్, మర్రి సహదేవ్, షేక్ మహ్మద్, అందె మారుతి, ఆర్యవైశ్య సంఘ నాయకులు దొంతుల రాజ్‌కుమార్, కోట సుమన్, తదితరులు పాల్గొన్నారు.





# మహాత్ముని ఆశయాలను కొనసాగించాలి

**- జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

మహాత్ముని ఆశయాలను కొనసాగించాలని రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ అన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన చౌరస్తాలోని మహాత్మ గాంధీ విగ్రహానికి బొంతల రాజేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యం, అహింసతో తెల్లదొరలను తరిమికొట్టి, దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మ గాంధీ అన్నారు. ప్రతీ ఒక్కరూ మహాత్మ గాంధీ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, సుతారి లక్ష్మణ్ బాబు, నాయిని ఓదెలు, మాలెం మధు, సింహాచలం రత్నాకర్, దాముక పవన్ కుమార్ తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త

# వరి పైర్లలో జాగ్రత్తలు వహించాలి

**-వ్యవసాయాధికారిణి దీపిక**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి పైర్లు నారుమడి దశలోను పిలక దశలోనూ రైతులు తగు జాగ్రత్తలు వహించాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయాధికారిణి దీపిక తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని వర్షకొండ గ్రామంలో వ్యవసాయాధికారిణి పర్యటించి రైతులకు తగు సూచలను తెలియజేశారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ యాసంగిలో నారుమడి పిలక దశలో కండంతో తొలిచే పురుగు ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆమె వెంట ఏఈఓ నరేష్, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్త పరీక్షలు



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో ఎనిమియా ముక్తభారత్ ప్రోగ్రాంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కే ంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మంగళవారం హిమోగ్లోబిన్ పరీక్షలు వైద్యులు నిర్వహించారు. ఈ మేరకు హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.మౌనిక, ఫార్మసిస్ట్ మాధవి, ఎఎన్‌ఎం సోని, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి స్మశానవాటిక కమాన్ కూల్చివేయడం హిందూ మనోభావాలను దెబ్బతీయడమే

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

రోడ్డు వెడల్పు పేరుతో పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని హిందూ స్మశాన వాటిక కమాన్ కూల్చివేసి హిందూ మనోభావాలను దెబ్బతీశారాని తెలపుతూ బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర నాయకుడు దొనికెల నవీన్‌లు మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ స్మశాన వాటికకు సంబంధించిన కమాన్‌ను అర్ధరాత్రి వేళలలో తొలగించి హిందూవుల మనోభావాలను దెబ్బతీశారాని రోడ్డు వెడల్పు కేవలం ఒక వర్గంకు సంబంధించినదేనా...అని ప్రశ్నించారు. గతంలో హిందూ స్మశాన వాటిక కమాన్ కూల్చివేయద్దని మున్సిపల్ అధికారులకు విన్నవించినా అర్ధరాత్రి సమయంలో కూల్చివేయడంపై మతలబు ఏంటని..? రోడ్డు వెడల్పులో భాగంగా నిర్మాణం చేసిన బిల్డింగులు ఎందుకు కూల్చివేయడం లేదని కేవలం లోపలికి ఉన్న స్మశాన వాటిక కమాన్‌ను ఇలా ఎందుకు కూల్చివేశారో సమాధానం చెప్పాలని ఇచ్చిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు.




# గత ప్రభుత్వం వలే గడిల ప్రభుత్వం కాదు

### కాంగ్రెస్‌ది బడుగు, బలహీన వర్గాల ప్రజాస్వామ్య ప్రభుత్వం

### రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

### మంత్రి పొన్నం సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నేతల చేరికలు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కెటిఆర్ సిరిసిల్ల జిల్లాలో ఎప్పుడు పర్యటించిన ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్‌లు చేసి, ఇబ్బందులు పెట్టారని, గత ప్రభుత్వం వలే గడిల ప్రభుత్వం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజాస్వామ్య ప్రభుత్వం అని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్యటించారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముస్తాబాద్‌మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ జడ్పిటిసి గుండం నర్సయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిషన్ రావుతోపాటు మండలంలోని మాజీ జడ్పిటిసి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పని చేస్తుందని అన ఆనరు. రాష్ట్ర అభివృద్ధికోసం, ప్రతిపక్షానైనా ఇతరులైనైనా కలుపుకొని కాంగ్రెస్ ముందుకు వెళ్తుందని అన్నారు. ఎమ్మెల్యే ఎంత హోదా ఉంటుందో.. అదే స్థాయిలో కేకే మహేందర్ రెడ్డికి ఉంటుందని సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బిసి, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత ం పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్ కూడా రాదని అన్నారు. ప్రతీ ఒక్కరిని కలుపుకొని రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతంకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, సంగీతం శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకపేటలో పౌర హక్కుల దినోత్సవం



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

గ్రామాల్లో వివక్ష చూపకుండా అన్ని వర్గాల ప్రజలు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీవో బధ్రి శ్రీనివాసమూర్తి అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎవరైనా చిన్న కులాలపై వివక్ష చూపిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వివక్ష చూపితే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దేవరవేని ప్రభావతి ఆర్ఐ శైలజ,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు,ప్రజలు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

గాంధీ జయంతిని పురస్కరించుకొని కుష్టి వ్యాధి నిర్మూలనపై అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాల్లో కుష్టి వ్యాధి రాకుండా తీసుకోవాలసిన చర్యలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఫిబ్రవరి 13 వరకు గ్రామాల్లో కుష్టి వ్యాధిపై సర్వే నిర్మిస్తామని ఎలిగేడు మండల వైద్యాధికారి నిస్సి క్రిస్టినా తెలిపారు.

## సుల్తాన్‌పూర్ పాఠశాలలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ప్రైవేటు పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,సర్పంచి అర్సనపెల్లి వెంకటేశ్వరరావులు అన్నారు. మంగళవారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ ఎంపీపీ ఎస్ పాఠశాలల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సంవత్సరంలో ఒకటవ తరగతి నుండి మూడవ తరగతి వరకు ప్రారంభమైన పాఠశాల అంచలంచలుగా మార్పు చెంది జిల్లా లోని ఉత్తమ పాఠశాలగా ఎంపిక అవడం గర్వకారణం అన్నారు. సుల్తాన్‌పూర్ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు ఊరికి పేరు తీసుకురావడం గర్వకారణం అన్నారు. విద్యార్థులు వారిని పూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. పాఠశాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు,అధికారులు దాతల ప్రమేయంతో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుల్తాన్‌పూర్ పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ అందరి ప్రశంసలు పొందుతుండడం సంతోషకమన్నారు. వజ్రోత్సవ వేడుకల్లో విద్యార్థులు విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో కవిత, హెచ్ఎంలు నరేంద్రచారి,అప్పిడి సంతోష్‌రెడ్డి, కిచెన్ గార్డెన్ సృష్టికర్త సుదర్శన్, ఉపసర్పంచి పల్లె హరీష్‌గౌడ్,స్వాతంత్ర సమరయోధుడు తానుపర్తి కాంతారావు,ఉస్మానియా రిటైర్డ్ ప్రొఫెసర్ నారాయణరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

## జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిని నిర్మూలించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు,అవగాహన కల్పిస్తూ గ్రామంలో వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా అబ్బాపూర్ గ్రామంలో కుష్టు వ్యాధి నిర్మూలన పై ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు అవగాహన సదస్సు కల్పిస్తూ,ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము జాతికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు,సూపరిండెంట్ వాణిశ్రీ,సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్,ఈ పంచాయతీ అపరేటర్‌లు,ఎంజీఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది,మేటీలు,ఇతర ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న హుండీ ఆదాయం 30 లక్షల 77,643

**ఓదెల,ప్రభాతవార్త :**

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం,యొక్క హుండీలను మంగళవారం పరిశీలకులు,దేవదాయశాఖ,పెద్దపల్లి పర్యవేక్షణలో,భక్తుల సమక్షములో విప్పి లెక్కించగా రూ.30,77,643-00 లు వచ్చినవి,ఆలయ ఈవో బి సదయ్య తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇన్సెపెక్టర్ సుజాత,ధర్మకర్తలు మ్యాడగొని శ్రీకాంత్‌గౌడ్,బత్తుల రమేష్,చింతం వెంకటస్వామి,చింతం మొగిలి,రౌతు స్వర్ణలత,రాపర్తి మల్లేష్,తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది,దేవాలయం సిబ్బంది,వాసవి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ఇంటర్ ప్రాకికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ

**- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి డి.కల్పన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన సంబంధిత అధికారులతోమంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమీక్షించారు. ఇంటర్ ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటర్ పరీక్షలు పకడ ్బందీగా నిర్వహించాలని, అలాగే కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్స్‌ను తప్పనిసరిగా విద్యార్థులకు



అందజేయాలని, లేనిచో తగిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో బయటపడ్డ అక్రమాలు

**- సామాజిక తనిఖీ ప్రజా వేదిక సాక్షిగా అవినీతి**
**- ప్రతి గ్రామంలో చోటు చేసుకున్న అక్రమాలు**
**- పనుల నిర్వహణ పై లోపించిన పర్యవేక్షణ**
**- అధికారుల,సిబ్బంది పనితీరు పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నతాధికారులు**
**- ప్రజలేవ్వరు హాజరు కాని కార్యక్రమం**
**- ప్రజా వేదిక పై ప్రజలకు అవగహన కల్పించని అధికారులు**




**కోనరావుపేట,ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలు, అక్రమాలు ప్రజా వేదిక సాక్షిగా బయట పడ్డాయి. నిత్యం గ్రామాల్లో నిర్వహించే ఉపాధి హామీ పనులు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అవినీతి,అక్రమాలు చోటు చేసుకున్నాయి. ప్రతి యేటా నిర్వహించే ఈ సామాజిక తనిఖీ ప్రజా వేదికలో గ్రామాల్లో జరిగిన అవకతకవల పై ఉన్నతాధికారుల ఎదుట బయట పడ్డాయి. క్షేత్రస్థాయిలో తనిఖీ బృందం పరిశీలించి, పలురకాల అక్రమాలను ఉన్నతాధికారుల ముందు ఉంచింది. అందులో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు,టెక్నికల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు చేసి, అవకతవకలు బయట పడడంతో పాటు, పథకం లక్ష్యంను నీరుగార్చారు.గ్రామాల్లో వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకంను అధికారులు నిర్లక్ష్యం, ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపంతోనే నీరుగారిపోతోంది. అందులో భాగంగా కోనరావుపేట మండలంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం అవరణలో 14వ విడుత నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 23 నుంచి మండలంలోని 28 గ్రామాల్లో తనిఖీ బృందాలు చేపట్టిన విచారణ నివేదికలను ఈ ప్రజా వేదికలో ఉన్నతాధికారుల ముందు ప్రవేశపెట్టారు. ఈ నివేదిక ఆధారంగా గ్రామాల్లో చేపట్టిన ఈజీఎస్ పనుల్లో జరిగిన అవకతవకలు,అక్రమాలు బయటకు రావడం జరిగింది. ఎక్కువగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు, సామూహిక ప్లాంటేషన్‌లో మొక్కలు, కూలీలు చేసిన మస్టర్, క్షేత్రస్థాయిలో చేసిన రోడ్డు పనులు, చెరువు, కుంటల్లో తీసిన పూడికతీత పనుల్లో పలు అవకతవకలు చోటు చేసుకున్నట్లు వేదిక సాక్షిగా బయట పడ్డాయి. కొన్ని గ్రామాల్లో అధికారులు సంతకాలు పోర్జరీ చేయడం లాంటి సంఘటనలు బయట పడడం జరిగింది. ప్రజా వేదిక సాక్షిగా మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో మండలస్థాయి అధికారులు పూర్తిగా విఫలమయ్యారని నిర్ధారణ కావడం విశేషం. అంతేకాకుండా గ్రామాల్లో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సీసీ రోడ్లకు సంబందించిన రూ.4,81,430ల ఎంబీ రికార్డులను అధికారులు అప్పగించకపోవడం విశేషం. అదేవిధంగా అన్ని గ్రామాల్లో జరిగిన అవినీతిలో డబ్బులు రూ.11,836లు రికవరికి ఆదేశించగా, విధుల నిర్లక్ష్యంకు జరిమానగా రూ.11 వేలు విధించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జడ్పీ చైర్‌పర్సన్ అరుణమాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. సిబ్బంది కొలతలను సరిగ్గా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జాబ్ కార్డులు ఉన్నవారే పనులకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ మదన్‌మోహన్, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు,తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**
**- సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**
**- పలు అభివృద్ధి పనులు ప్రారంబోత్సవం, భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**



**తిమ్మాపూర్,ప్రభాత:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటి సారిగా మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామాల్లో మహిళలు మంగళహారాతులతో, డీజే చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు.మంగళవారం మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం,క్రీడా ప్రాంగణాలను,వాటర్ ప్లాంట్‌ల ప్రారంబించి ఆరోగ్య ఉప కేంద్రానికి భూమిపూజ ఎంపీపీ కేతిరెడ్డి వనితా సర్పంచ్ దుండ్ర నీలమ్మ రాజయ్య యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు మమతా తో కలిసి ఎమ్మెల్యేప్రారంబించారు. అనంతరం మన్నెంపల్లి గ్రామంలో క్రీడా మైదానం,వైకుంఠ ధామం, హరితహారం నర్సరీని, పైపు లైన్ నిర్మాణం కోసం సర్పంచ్ మేడి అంజయ్య,



ఎమ్మెల్యే కవ్వంపల్లి సంయుక్తంగా భూమి పూజ చేశారు.జుగుండ్ల గ్రామంలో అంబేద్కర్ సంఘ భవనం,కురుమ సంఘం భవనం,మహిళా సంఘం భవనాలను ఎమ్మెల్యే ప్రాంబించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము, రమేష్, సర్పంచ్‌లు మేడి అంజయ్య,ఉప సర్పంచ్ పొన్నం అనిల్, గ్రామ శాఖ అద్యక్షులు నూనేపాక శ్రీనివాస్, నాయినిశ్రీనివాస్, గుంటి మధు,పొట్టు శ్రీను,రావుల కృష్ణ, మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,ఎస్ ఎల్ గౌడ్,మాచర్ల అంజయ్యగౌడ్, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి, యంపీటీసీ కొత్త తిరుపతి రెడ్డి,రంగినేని శ్రీనివాసరావు, దన్నమనేని సురేందర్ రావు,రావుల శ్రీనివాస్ గౌడ్,పర్లపల్లి ఎంపీటీసీ బండారి రాము, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యవర్గ సభ్యులు వేముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వుడు పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పల్లె సదానందం కోరారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని పల్లె సదానందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వుడు స్థానం అయిన పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా తనకు ఈసారి అవకాశం కల్పించాలని ఈ వినతి ద్వారా కోరారు. పార్టీ తనను గుర్తించి అవకాశం ఇస్తే పెద్దపల్లి పార్లమెంట్‌లో బిజెపి జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తు సమర్పించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం దరఖాస్తులను సమర్పించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మెనేజర్ ఎస్.మధుసూదన చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీం కింద 35శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు కోసం జనవరి 31 నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. తమ దరఖాస్తును పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, కరెంట్ బిల్లు,చ యూనిట్ల యొక్క సంబంధించిన వివరాలతో జిల్లా డిఆర్‌పి మియాపురం రామకృష్ణను లేదా సెల్ నవంబర్ 6305345388లో సంప్రదించాలని, తమ దరఖాస్తును సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని రూం నెంబర్ 231లో గల జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కార్యాలయంలో సమరి ్పంచాలని ఎస్.మధుసూదన చారి ఆ ప్రకటనలో తెలిపారు.

# కేసిఆర్ పాలనలో అన్ని కులాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చారు

**- 10 కులసంఘాల భవనాలు కట్టిస్తాం.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హామీ**



**కమలాపూర్, ప్రభాతవార్త:** కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చారని హుజురాబాద్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్‌లో కుల సంఘాల లక్కిడ్రా లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారమే నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లో కుల సంఘాల భవనాలు కట్టించారని, కుల సంఘాల భవనాలను గతంలోనే బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసిఆర్ ప్రారంబోత్సవం చేసారని ఆయన గుర్తు చేసారు. కుల సంఘాల భవనాల కేటాయింపులో ఎలాంటి తారతమ్యం ఉండకుండా చూసేందుకే లక్కిడ్రా, నిర్వహించమన్నారు. మహిళ సంఘం భవనానికి కూడా శంకుస్థాపన చేసారు. వీటితో పాటు మరికొన్ని కులాల కోసం మరో పది కుల సంఘాల భవనాలు కూడా కట్టిస్తామని హామీ ఇచ్చారు. కుల భవనాల నిర్మాణాల కోసం కోటి 20లక్షలు వెచ్చించామని అన్నారు. కమలాపూర్ కుల సంఘాల భవనాలను లక్కిడ్రా తీయగా వరుసగా ట్రాలీ ఆటో, కుమ్మరి, హామాలీ, ఆర్ఎంపి, చాకలి, కర మహేశ్వర కళామండలి, కురుమ, గొల్ల, విశ్వబ్రాహ్మణ, ఎస్టి కుల భవనాలు ఎంపిక చేసారు. కుల భవనాలను ప్రతి ఒక్క కులస్తులు సరిగా వినియోగించుకోవాలని అన్నారు. వారికి వారి కులాల వారిగా కులాల అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం వేదికగా వీటిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ విజయ తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణరావు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, నాయకులతో పాటు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**- మంత్రి పొన్నంకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత వినతి**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు మంగళవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందచేశారు. గంభీరావుపేట మండలం కోళ్లమద్ది, మండల కేంద్రంలోని అభివృద్ధి కార్య క్రమాల ప్రారంభోత్సవానికి మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాగా వారిని ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు హన్మాండ్లు ఈ సంరద్భంగా మంత్రి సమక్షంలో తెలిపారు. బీసీలకు న్యాయం జరిగే విధంగా భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని మంత్రి హామీ ఇచ్చినట్లు హన్మాండ్లు తెలిపారు. మండల కేంద్రంలో బీసీ వసతిగృహం ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వేముల అంజాగౌడ్, ఎలుక రాజు, శాత్రబోయిన దేవరాజు, నాగపురి రమేష్‌గౌడ్, అల్లే దేవరాజు, శ్రీనివాస్, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అచీవర్స్ పాఠశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవాల బహుమతుల ప్రధానం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గతవారం రోజులుగా నిర్వహిస్తున్నటువంటి వార్షిక క్రీడోత్సవాలలో భాగంగా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, టగ్ అఫ్ వార్, క్రికెట్ వంటి ఆటలను నిర్వహించి, మంగళవారం ఫైనల్స్‌లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి, క్రీడలలో ప్రావీణ్యం పొందడానికి ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నిర్వహించినటువంటి పోటీలలో విద్యార్థులు నైపుణ్యం ప్రదర్శించి బహుమతులు గెలిపొందారని తెలియజేశారు. నైపుణ్యం ప్రదర్శించి బహుమతులు గెలిపొందారని తెలియజేశారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో కూడా బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా అభివృద్ధి చెందాలని, క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# కరీంనగర్ వార్త

## వ్యవసాయ మోటార్ల దొంగతనంలో నిందితుల అరెస్ట్

**- 11 మోటార్లు, ట్రాక్టర్ ట్రాలీ స్వాధీనం - వివరాలు వెల్లడించిన డిఎస్పి రవీంధర్‌రెడ్డి**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి డివిజన్ పరిధిలో వ్యవసాయ మోటార్ల దొంగతనం కేసులో పాటిమీది తండాకు చెందిన నలుగురు యువకులను ఆరెస్ట్ చేసి, వారి నుండి 11 మోటార్లు, ట్రాక్టర్ ట్రాలీలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి రవీంధర్‌రెడ్డి మంగళవారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. వివరాళ్ళోకి వెళితే...డిఎస్పి కథనం ప్రకారం...గత మూడు నెలల క్రితం మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, జగ్గాసాగర్, వెల్లుల్ల, మల్లాపూర్ పరిసర ప్రాంతాలలో వ్యవసాయ మోటార్ల, ట్రాక్టర్ ట్రాలీ దొంగతనం కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి, సిబ్బంది కలిసి నిందితులైన పాటిమీదితండాకు చెందిన గుగ్లావత్ నరేష్, గుగ్లావత్ అనిల్, గుగ్లావత్ రవిలాల్, జరుపుల ప్రకాష్ అనే నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని మంగళవారం రిమాండ్‌కు తరలించడం జరిగిందని మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి తెలిపారు. జగ్గాసాగర్, ఆత్మకూర్, వెల్లుల్ల, మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో జరిగినటువంటి దొంగతనాలు నలుగురు యువకులు కలిసి తాగుడుకు, జల్సాలకు అలవాటుపడి డబ్బులు సరిపోక సులువుగా డబ్బులు సంపాదించాలని, అందుకు దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని, ఊరు బయట గల వ్యవసాయ మోటార్లు దొంగతనం చేద్దామని నలుగురు కలిసి మొదటిసారి ఆత్మకూర్‌లో మోటార్లు దొంగతనం చేద్దామని వెళ్తుండగా... ఒక ఖాళీ ట్రాక్టర్ ట్రాలీ పార్క్ చేసి ఉండడం గమనించి దానిని దొంగలించారు. ఎలక్షన్ సమయం కావున పోలీస్ వారు పెట్రోలింగ్ ఎక్కువగా చేస్తుండడంతో భయంతో ఆ ట్రాలీని తర్వాత అమ్ముదామని అనుకుని ఎవరికి అనుమానం రాకుండా ట్రాలీని ఆత్మకూర్ గ్రామ శివారులో పొలాల వద్ద గలపొదలలో దాచిపెట్టి, మళ్లి వ్యవసాయ మోటార్లు దొంగతనం చేద్దామని నలుగురు ఆత్మకూర్ గ్రామ శివారులోని ఒక వ్యవసాయ బావి వద్ద రెండు మోటర్లు దొంగతనం చేసి వాటిని ఆట్రాలీ వద్ద దాచి తరువాత 12 రోజులకు మళ్ళీ రాఘవపేట్ గ్రామ శివారులో రోడ్ పక్కన గల మరో నాలుగు వ్యవసాయ మోటార్‌లను, మళ్ళీ జనవరి 10న వెల్లుల్ల గ్రామ శివారులోని ఒక వ్యవసాయ బావి వద్ద రెండు మోటార్లు దొంగతనం చేసి వాటిని కూడా అదే ట్రాలీ వద్ద దాచి పెట్టినారు. ఈనెల 23న ఆత్మకూర్ గ్రామ శివారులో పెద్దవాగు సమీపంలో మూడు మోటార్లను దొంగలించి వాటిని కూడా ఆ ట్రాలీ వద్ద దాచి అన్నింటిని కలిపి ఎవరికి అనుమానం రాకుండా నిజామాబాద్‌లో అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని తెలుసుకుని సదరు ట్రాలీలో మోటర్లన్నింటిని వేసి నిజామాబాద్‌కు బయల్దేరుతుండగా... మార్గమధ్యలో జగ్గాసాగర్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీస్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకుని అట్టి ట్రాక్టర్ ట్రాలీని మరియు 11 వ్యవసాయ మోటార్లన్నింటిని రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి దొంగతనం కేసులో నిందితులను తొందరగా పట్టుకుని కేసును ఛేదించిన పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

## నిధుల దుర్వినియోగంపై సర్పంచ్‌పై సస్పెన్షన్ వేటు

**పెగడపల్లి - ప్రభాతవార్త :** నిధుల దుర్వినియోగం చేసినందుకు మండలంలోని నామాపూర్ గ్రామ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, కార్యదర్శి తిరుపతిని సస్పెండ్ చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మంగళవారం ఉత్తర్యులు జారీ చేశారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా వేసిన బోర్‌లకు గ్రామ పంచాయతీ నుండి రూ.3లక్షల పది వేయిలు బోర్‌లు వేసినట్లు నిధులు తీసుకొని నిధులను దుర్వినియోగం చేసినట్లు విచారణలో తెలటంతో సస్పెండ్ చేసినట్లు ఉత్తర్యులలో తెలిపారు.

# కుంగ్ ఫూ, కరాటే చాంఫియన్షిప్‌లో కోరా జాన్సన్ విద్యార్థుల విశిష్ట ప్రతిభ

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఈనెల 28వ తేదీన నగరంలోని పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన మూడవ స్టేట్ లెవల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫూ, కరాటే చాంపియన్షిప్ నిర్వహించారు. ఇందులో నరగరంలోని కోరా జాన్సన్ పాఠశాల విద్యార్థులు పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచి 5వ తరగతి విద్యార్థులు లాస్యశ్రీ గోల్డ్ మెడల్, మొదటి బహుమతి, ఏం.మనస్విని సిల్వర్ మెడల్ రెండవ బహుమతి, 2వ తరగతి రుత్విక్ వెండి బహుమతులు సాధించారు. దీనికి గాను పాఠశాల యాజమాన్యం గెలుపొందిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు పాల్గొన్నారు. చయువుతో పాటు మా సంస్థ కుంగ్‌ఫూ కరాటేలో కూడా విద్యార్థులకు తగిన శిక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు.




# పంచాయతీ భవనం షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన మంత్రి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనం , మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ నిధులతో రూ. 19.55లక్షలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని మంగళవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మంత్రయిన అనంతరం మొదటి సారిగా మండల కేంద్రానికి రావడంతో కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఆర్టీవో కొండల్‌రావు నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొండూరి గాంధీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏనుగు కేశవరావు, కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, జిలా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, మాజీ ఎంపీపీ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ వేముల అంజాగౌడ్‌లతో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంఘ నాయకులు బాలకృష్ణ, బాబురావు, గణేష్, దేవేందర్, రాజు, దేవయ్య, గంగారాంలు మంత్రి పొన్నంకు వినతి పత్రం అందచేశారు.





# ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేది ఎన్నడూ..?

**- మేగా డిఎస్సీలో భర్తీ చేయాలని అభ్యర్థుల వేడుకోలు**

**- జిఒ నెం 97 ద్వారా 1523 పోస్టులను భర్తీ చేయాలి**

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై అభ్యర్థుల అశలు - పట్టించుకోని గత పాలకులు**

**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యాబోధన అందించడంలో ప్రత్యేక ఉపాధ్యాయుల పాత్ర క్రీయశీలకంగా ఉంటుంది. ప్రభుత్వం ప్రతి మండలంలో ఒక ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కేంద్రాలకు భవిత కేంద్రాలుగా నామకరణం చేశారు. ఈ భవిత కేంద్రాలలో విద్యాబోదన చేయాలంటే అభ్యర్థులు ప్రత్యేక బి.ఎడ్. చేసి ఉండాలి. ప్రభుత్వం రాష్టంలోని అన్ని మండలాలల్లో ఒక్కొక్క భవిత సెంటర్‌ను ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఒప్పంద పద్ధతిలో ప్రత్యేక ఉపాధ్యాయులను నియామకం చేసింది. ఈ నేపథ్యంలో చొప్పదండి మండలంలో 63 మంది ఉండగా, జవహర్ నవోదయ విద్యాలయంలో 13 మంది, చిగురుమామిడి మండలంలో 50 మంది, ఇల్లంతకుంటలో 37 మంది, గంగాధరలో 74 మంది, గన్నేరువరంలో 22 మంది, జమ్మికుంటలో 41 మంది, కరీంనగర్ పట్టణంలో 274 మంది, కరీంనగర్ రూరల్‌లో 57 మంది, కొత్తపల్లిలో 61 మంది, మానకొండూర్‌లో 100 మంది, రామడుగులో 60 మంది, సైదాపూర్‌లో 58 మంది, శంకరపట్నంలో 45 మంది, తిమ్మాపూర్‌లో 98 మంది, వీణవంకలో 70 మంది ప్రస్తుతం సదరం ద్వారా గుర్తించిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించినారు. ఇంకా సదరం గుర్తించని ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఎంతోమంది ఉన్నారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు 5గురు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటే ప్రభుత్వం ఒక ఉపాధ్యాయున్ని నియామించాలని ఉంది. కాని గత ప్రభుత్వాలు డిఎస్సీలను నిర్వహించినప్పుడు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బోదించేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించేందుకు నోటిఫికేషన్‌ను విడుదల చేయడం లేదు. దీనితో ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వం ఈ ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తుందోనని వేచి చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో భర్తీ చేస్తారని అభ్యర్థులు అశలు పెట్టుకున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం అన్ని మండలాలలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక ఉపాధ్యాయులుగా సేవలను అందిస్తున్న వారిని గురినతంచి ఉద్యోగ భాద్యత కల్పించాలని మరికొందరూ ప్రత్యేక ఉపాధ్యాయులు కోరుతున్నారు.మెగా డిఎస్సీలో జిఒ నెం. 97 ద్వారా అనుమతించబడిన 1523 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని స్పెషల్ ఎడ్యుకేషన్ వేల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కట్టెకోల శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేసి కోరారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని జీవన్‌రెడ్డి తెలిపినట్లు కట్టెకోల శ్రీనివాస్ తెలిపారు. మేగా డిఎస్సీలో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు.



# ప్రధాని మోడి, రైల్వే మంత్రి అశ్విన్ కుమార్, ఎంపి బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

యశ్వంత్‌పూర్ టు గోరక్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు జమ్మికుంటలో హాల్టింగ్ ఎంతో సంతోషకరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ప్రప్రథమంగా హాల్టింగ్‌తో వయా జమ్మికుంట వచ్చినరైలుకు జమ్మికుంట బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా జమ్మికుంటలో రైల్ ఆగడానికి చొరవ తీసుకున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్‌కు, అలాగే ప్రధాని మోడి, రైల్వే మంత్రి అశ్విన్‌కుమార్‌ల చిత్రపటాలకు పాలభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో యశ్వంతపూర్-గొరక్‌పూర్ రైలు ఆగడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ విజ్ఞప్తికి రైల్వేశాఖ స్పందించి యశ్వంతపూర్-గొరక్‌పూర్ రైలు ఆగేందుకు చర్యలు చేపట్టం జరిగిందన్నారు. నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, పలు రైళ్ల ఇటువైపుగా వెళుతున్నప్పటికి హాల్ట్ లేకపోవడంతో ఇబ్బందిగా మారిందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి రైలును జమ్మికుంటలో నిలిపేసే అంశంపై చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆధేశించారన్నారు. జమ్మికుంటలో యశ్వంతపూర్-గోరక్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను జమ్మికుంటలో హాల్టింగ్ చేయాలని రైల్వే శాఖ జాయింట్ డైరెక్టర్ వివేక్ కుమార్ సిన్హా ఉత్తర్వులు జారీ చేసారని తెలిపారు. మరికొన్ని రైళ్ల కూడా జమ్మికుంటలో ఆపాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. దానిని పరిశీలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గౌతంరెడ్డి, జీడి మల్లేష్, తదొంతుల రాజ్‌కుమార్, రాజేష్‌ఠాకూర్, గణేష్, రాజు, రాకేష్ బచ్చు శివకుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించిన ఎడిఎ సునీత...

వీణవంక, ప్రభాతవార్త:

వీణవంక మండలంలోని ఘన్ముక్కుల, కిష్టంపేట, మల్లన్నపల్లి గ్రామాల్లో హుజురాబాద్ డివిజన్ సహాయ సంచాలకులు జీ సునీత వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్‌లతో కలిసి పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగి వరిలో జింక్, కాండము తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా క్షేత్ర స్థాయిలో గమనించడి జరిగిందన్నారు. జింక్ లోపం ఉన్న పొలాల్లో జింక్ సల్ఫేట్‌ను లీటర్ నీటిలో రెండు గ్రాములు కలుపుకొని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు. కాండం తొలిచే పురుగు ఆశించిన పంట పొలాలలో 15-20 రోజుల వ్యవధిలో ఒక ఎకరాకు కార్బోఫురాన్ 3గుళికలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8కిలోలు 20-25 కిలోల ఇసుకలో కలిపి బురద పదులలో వేయాలి. పొట్ట దశలో రెక్కల పురుగు ఉధృతి మనించినట్లైతే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్‌పి 2గ్రాములు, లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి ఎప్పకప్పుడు రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో వైభవంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు



వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామివారి ఆరాధనోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జ్యోతి ప్రజల్వన చేసి ఈ ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. ఉదయం స్వస్తి వ్రుణ్యవాచనం నిర్వహించి, పట్టణంలో నగర సంకీర్తన చేశారు. ఐదు రోజుల పాటు వైభవంగా ఉత్సవాలను జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కర్ణాటక సంగీతంలో ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజు రచించిన శ్రీ రామ కీర్తనలు ఎంతో గుర్తింపు నిచ్చాయి. కర్ణాటక సంగీతంలో ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించిన శ్రీ త్యాగరాజ స్వామి వారి జన్మదినం రోజుని సంగీత దినంగా, ఆరాధనోత్సవాలను రాజన్న ఆలయంలో నిర్వహిస్తున్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గత 71 ఏళ్లుగా శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలను ప్రతి యేటా ఘనంగా చేపడుతున్నారు. ఈ త్యాగరాజ ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్రంతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన సుప్రసిద్ధ కళాకారులచే శాస్త్రీయ, భక్తి, సంగీత, జంత్ర వాద్య, సోలో, హరికథ, నృత్య, నాటక, ఉపన్యాస, సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, అర్చకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంగీత కళాకారులు అనిత తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడు గొప్ప నాయకుడు

## ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మినారాయణ

చందుర్తి, ప్రభాతవార్త.

మహాత్ముడు గొప్ప నాయకుడని చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మినారాయణ అన్నారు. చందుర్తి మండల కంప్రదంలోని ప్రాథమిక పాఠశాలలో భారత జాతిపిత మహాత్మ గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మహాత్ముని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్రం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీజీ అని, ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని, సత్యం, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు అని, కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడికి, మురికి వాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటాడని అన్నారు. లండన్‌లో చదువుకునే సమయంలోనిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాఖాహారం అలవర్చుకున్నాడని, భారత దేశం తిరిగి వచ్చాక న్యాయవాదిగా పనిలో వైఫల్యం పొందడంతో దక్షిణాఫ్రికా వెళ్లిన గాంధీ అక్కడ పాతికేళ్లపాటు వివిధ భారతీయేతర సంస్కృతుల ఆలోచనలను అర్థం చేసుకున్నాడని, మహాత్మ గాంధీ పరిశీలనాత్మక మత వాతావరణంలో పెరిగాడని, జీవితాతంతం అనేక మతపరమైన సాంప్రదాయాల నుంచి స్ఫూర్తి పొందాడని, గాంధీ తల్లికి జైనులతో ఉన్న పరిచయాల వల్ల జైనమత ఆలోచనలైన కరుణ, శాఖాహారం, ఉపవాసం, స్వీయ క్రమశిక్షణ, ప్రతిజ్ఞల ప్రభావం గాంధీపై పడిందని, ప్రారంభ దశలో ఉన్న జైనమత ప్రభావం తర్వాతి కాలంలో గాంధీ అన్ని ఆలోచనలకు మూలంగా నిలిచిందని, 20వ శతాబ్దిలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా గాంధీని కేబుల్ న్యూస్ నెట్వర్క్ జరిపిన సర్వేలు ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, స్వప్న, శైలజ, భూజ్యోతి తదితరులున్నారు.



# హుజూరాబాద్ వార్త

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



కమలాపూర్, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మ గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకుని కమలాపూర్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొనిశెట్టి మునిందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్ర ఉన్నతమైనదని, శాంతి, అహింస, సిద్దాంతం అనుసరించి మహాత్ముడు దేశానికి స్వాతంత్ర్యం సముపార్ధించాడని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతిదూత, బాపూజీ, భారత జాతిపిత అని కొనియాడుతున్న గాంధీజీ చివరకు ఒక భారతీయుడి తూటాలకు బలి కావడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పున్నంచందర్, నగునూరి సాగర్‌బాబు, సుద్దాల కార్తిక్, నాయకులు వీర భద్రయ్య, విజయ్ కుమార్, రమేష్, శివశంకర్, రఘురాంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి..



కమలాపూర్, ప్రభాతవార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి రాములు మంగళవారం తహసిల్దార్ మాదవికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలకు పాల్పడకుండా హద్దులు పెట్టి కాపాడాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకు 400 రూపాయలను అందించాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలుచేయాలని కోరారు. నిరుపేదలకు 120 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు లత, నాయకులు నేరేళ్ల చంద్రమౌళి, సదానందం, మోహన్, తిరుపతి, మౌనిక, రమేష్, సుధాకర్, రాజయ్య, భిక్షపతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీజీ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాత్మ గాంధీ దేశ స్వాతంత్రం కోసం ఎంతగానో పోరాటం చేశాడని అన్నారు. గాంధీ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మహాత్మ గాంధీ చూపిన అహింస, శాంతి మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దారం రామచంద్రం, లింగంపల్లి అజయ్, కిషన్, సాగర్ రావు, శ్రీను తదితరులున్నారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
జాతిపితి మహాత్మ గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక గాంధీ నగర్‌లో గల గాంధీ విగ్రహానికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధన్నాయక్ దామోదర్ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాతిపితి మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఆర్యవైశ్య భవన్ ఎదుట గల మహాత్మ గాంధీ విగ్రహానికి వైశ్య సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, వెంగల్దాస్ శ్రీధర్, అమీర్‌శెట్టి రాజలింగం, తిరుపతి, మేకల పోశం, గజబింకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గడ్డం అనిల్, తుమ్మ లక్ష్మినారాయణలు అన్నారు. మంగళవారం మండలంలోని తొగర్రాయి వార్డు సభ్యులు అనిల్, లక్ష్మినారాయణలు పదవీ కాలం పూర్తయిన సందర్భంగా ఐదు సంవత్సరాలు తమతోపాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించిన పంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

## ముదిరాజ్‌లను బిసి ఎలో చేర్చే కారాచరణ రూపొందించాలని కోరిన ముదిరాజ్ సంక్షేమ సమితి



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
1969లో అనంత రామన్ కమిషన్ కులాలకు రిజర్వేషన్లు రూపొందించే సమయంలో ముదిరాజ్ కులాన్ని అబర్జినల్ ట్రైబ్స్‌గా గుర్తించి బిసి ఎలో చేర్చి, నాటి అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన తరువాత అసెంబ్లీలో జరిగిన అన్యాయం వల్ల ముదిరాజ్‌లను బిసి డిలో చేర్చి తీవ్ర అన్యాయం చేశారని, నాటి నుంచి నేటి వరకు ముదిరాజ్ కులంలోని యువకులు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడంలో విఫలం అయి ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని, ముదిరాజ్ కులాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముదిరాజ్‌లను బిసిఎలో చేర్చి వారికి న్యాయం చేస్తానని తెలిపారని, ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజ్‌లను వెంటనే బిసి ఎలో చేర్చేటువంటి కార్యచరణ రూపొందించాలని మంగళవారం ముస్తాబాద్ పర్యటనకు వచ్చిన రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పీట్ల రాంగోపాల్ వినతి పత్రం అందించి కోరారు. వినతి అందించిన వారిలో పడిగే ఆంజనేయులు, మద్దికుంట గ్రామ ఉప సర్పంచ్ భూమయ్య, చీకోడ్ గ్రామ ముదిరాజ్ కులం కోశాధికారి పడిగేల లక్ష్మినర్సు, మద్దికుంట జింక పవన్, ముదిరాజ్ సంక్షేమ సమితి కోశాధికారి వోన్నాజీపేట్ రమేష్, ముదిరాజ్ కుల బాంధవులు ఉన్నారు.

## చెత్త నిర్మూలనకు నడుం బిగిద్దాం

**పరిశుభ్రమైన కాలనీలే మన లక్ష్యం**
**మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
పరిసరాల పరిశుభ్రతపై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ వహించి, కాలనీలను సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. పట్టణంలోని 10వ వార్డు, మెయిన్ రోడ్‌లలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, చెత్తను మురుగు కాలువలో పారేయకుండా వార్డులోకి వ్చే స్వచ్ఛ ఆటోలకి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వార్డుల వారిగా మెప్మాలకు, మున్సిపల్ సూపర్ వైజర్లకు ఇన్‌ఛార్జిలను ఏర్పాటు చేశామని, ప్రతి కాలనీ పరిశుభ్రంగా చెత్త రహిత కాలనీగా ఉండాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేని ఎడల వివిధ రకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయని, ప్రజలందరూ దీనిని గమనించి, ఎలాంటి రుగ్మతలు లేకుండా తమ గృహాలు చుట్టూ, గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో వెళ్లే దుమ్ము, దూళితోపాటు ఇతరత్రా వాటిని కంపోస్ట్ చేయాలని, అలాగే ప్లాస్టిక్ గాజు సీసాలు, ఇనుప ముక్కలను వేరు చేసి విధిగా చెత్త ట్రాక్టర్లకు అందించాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ పద్ధతు పాటిస్తే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని, రుగ్మతలు రాని యెడల ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని అన ఆనరు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్‌పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్, వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**ముత్తారం, ప్రభాతవార్త**
ముత్తారం మండల నమస్తే తెలంగాణ పాత్రికేయుడు దేవర్నేని శ్రీధర్ రావు తల్లి ప్రమీల ఇటీవలే మరణించగా, మంగళవారం ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పరామర్శించారు. ముందుగా మృతురాలు ప్రమీల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పాత్రికేయుడు దేవర్నేని శ్రీధర్ రావును, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి కొండాల్ రెడ్డి, డాక్టర్ చారి, కోల విజయ్, గుడి రాములు, బాలసాని రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మ వర్ధంతి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
సత్యం, అహింసా మార్గలే ఆయుధంగా స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన మహానీయుడు జాతిపిత మహాత్మ గాంధీ అని పలువురు వక్తలు అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో మంగళవారం సర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్ రావు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. మోహినికుంట సర్పంచ్ కల్వకుంట్ల వనజ, ఉప సర్పంచ్ నారాయణోజు సంధ్య, వార్డు మెంబర్లు ఐదేళ్ల పదవీ బాధ్యతలను విజయవంతంగా పూర్తి అయినా సందర్భంగా వారికి, పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలోబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస రావు, కార్యదర్శి గీతా, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణోజు సతీష్, వార్డు మెంబర్లు రాజేశ్వరీ, వనజ, రాజాం లక్ష్మి, కారోబార్ వేణు గోపాల్ రావు, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, లత, సిఎలు విజయ, రమ్య, ఆశా వర్కర్ జమున, సంపద, పానాటి శ్రీనివాస్, వంశీ, సాయి, అంజయ్య, రాజేశం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీకి సన్మానం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**
నేడు పదవీ విరమణ పొందనున్న సింగరేణి రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.సాంబయ్యను ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఏరియా ముఖ్య అధికారులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. సాంబయ్య సింగరేణిలో వివిధ హోదాలలో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి, పదవీ విరమణ పొందటం గొప్ప విషయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం శేషు జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సర్వే అధికారి బూక్య దేశాయ్, డిజిఎం పర్చేజ్ హరి నారాయణ, మెనేజర్ ఎంవిటిసి శ్రీరంగారెడ్డి, మెనేజర్ ఓసిపి 3 డి.రమేష్, ఎస్ఇ పవర్ సిస్టం నర్సింహులు, అన్ని విభాగాల అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సర్వే మజ్దూర్ రాత పరీక్ష నిర్వహణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
సింగరేణి సెక్టార్ 3 హైస్కూల్‌లో ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న జనరల్ మజ్దూర్ ఇంటర్నల్ ఉద్యోగులకు సర్వే మజ్దూర్‌గా ఎంపికకై రాత పరీక్షను మంగళవారం నిర్వహించారు. ఈ రాత పరీక్షను ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం ప్రశ్న పత్రాలను సీల్ ఓపెన్ చేసి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. మొత్తం 5 ఖాళీలకు గాను 137 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 119 మంది రాత పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష పారదర్శకంగా నిర్వహించి, పరీక్ష నిర్వహించిన రోజునే సాయంత్రం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఫలితాలను నోటీస్ బోర్డుపై వెల్లడించారు. ఈకార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా సర్వే అధికారి బూక్యదేశాయి, డివైపిఎం వేణుగోపాల్, సీనియర్ సర్వే అధికారి ఫణీంద్ర, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, హెడ్ మాస్టర్ సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క కమిటి చైర్మెన్‌గా దుంపల జీవన్



చొప్పదండి, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ సమ్మక్క సారక్క జాతర నూతన కమిటి చైర్మెన్‌గా గ్రామానికి చెందిన దుంపల జీవన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఉపాధ్యక్షులుగా మండల తిరుపతి, బద్దెనపల్లి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా బొడిగే రాజశేఖర్, కోశాధికారిగా కోలపురి హన్మంతు, సహాయ కార్యదర్శిగా సంకరి మోహన్, ప్రచార కార్యదర్శులుగా రామడుగు ప్రశాంత్, ఆకుల సత్తయ్య, గౌరవ అధ్యక్షులుగా అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, ముఖ్య సలహాదారులుగా మున్కే వెంకట్‌రెడ్డి, మండల లస్మయ్య, విలాసాగరం అంజయ్య, బొడిగే లక్ష్మాగౌడ్, రామడుగు విజయ్, వెల్మ బాపిరెడ్డి, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన గంభీరావుపేట సర్పంచ్



గంభీరావుపేట, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్టీకి చెందిన గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు మంగళవారం మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల పరిధిలోని కొళ్లమద్ది, మండల కేంద్రంలోని నూతన పంచాయతీ భవనం, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాగా ఆయన సమక్షంలో సొంత గూటియైన కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీధర్‌పంతులుకు కాంగ్రెస్ ఖండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొండూరి గాంధీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి, మండల, పట్టణ శాఖ అధ్యక్షులు హమీద్, పాపగారి రాజుగౌడ్‌లతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుల వివక్షను ప్రోత్సహించకుండా ఐకమత్యంతో కలిసి ఉండాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త :
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ పంచాయితీ ఆవరణంలో మంగళవారం రోజున తహశీల్దార్ ఇప్ప నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ముఖ్య అతిథులు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు హాజరై మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్షను ప్రోత్సహించకుండా అందరూ ఐకమత్యంతో కలిసి మెలసి ఉండాలని, కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, అంటరానితనాన్ని పారద్రోలాలని కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని ప్రతి నెల ఒక గ్రామంలో నెల చివరి తేదీన ఈ పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ఈ సమావేశం గ్రామాల్లో ఆత్మీయభావనను పెంపొందించటానికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం నర్సయ్య, సర్పంచ్ అందె స్వరూప, ఎంపిటీసీ అందె స్వప్న, పంచాయతీ కార్యదర్శి ఇనుకొండ వెంకటరమణారెడ్డి, రెవెన్యు ఇన్స్‌పెక్టర్ శైలజ, అగ్రికల్చర్ ఏఈఓ సతీష్, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి



గంభీరావుపేట, ప్రభాతవార్త:
జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్ర ఫలాలు అందించిన మహాత్మ సేవలను కొనియాడారు, కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణపై ప్రతిజ్ఞ



గంభీరావుపేట, ప్రభాతవార్త:
కుష్టువ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం ప్రతిజ్ఞ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. కుష్టువ్యాధి నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. భవిష్యత్తులో కుష్టువ్యాధి రహిత సమాజ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు,

## కుల వివక్షను ప్రోత్సహించకుండా ఐకమత్యంతో కలిసి ఉండాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త :
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ పంచాయితీ ఆవరణంలో మంగళవారం రోజున తహశీల్దార్ ఇప్ప నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ముఖ్య అతిథులు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు హాజరై మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్షను ప్రోత్సహించకుండా అందరూ ఐకమత్యంతో కలిసి మెలసి ఉండాలని, కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, అంటరానితనాన్ని పారద్రోలాలని కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని ప్రతి నెల ఒక గ్రామంలో నెల చివరి తేదీన ఈ పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశం గ్రామాల్లో ఆత్మీయభావనను పెంపొందించటానికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం నర్సయ్య, సర్పంచ్ అందె స్వరూప, ఎంపిటీసీ అందె స్వప్న, పంచాయతీ కార్యదర్శి ఇనుకొండ వెంకటరమణారెడ్డి, రెవెన్యు ఇన్స్‌పెక్టర్ శైలజ, అగ్రికల్చర్ ఏఈఓ సతీష్, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## శ్రీచైతన్య కళాశాలలో ఘనంగా విడ్కోలు




చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన విడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణలు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ఉండాలని భవిష్యత్తుకు అవసరమైన లక్ష్యాలను జూనియర్ కళాశాల స్థాయిలోనే నిర్ణయించుకుని వాటి సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. నేటి నవీన నాగరికత యుగంలో విద్యార్థి రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే ఏకాగ్రత అవసరమని విద్యార్థులకు సూచించారు. అనంతరం దళారి మూవి ప్రొడ్యూసర్ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ పాఠవ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు వెంగల హరిప్రసాద్ పంతగాని అనిల్‌కుమార్, దళారి మూవీ లైన్ ప్రొడ్యూసర్ అరోర అనిల్ రెడ్డి, మండల ట్రస్మా అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, కరస్పాండెంట్లు కడారి రవికుమార్, కునమల్ల దేవానంద్, కళాశాల అధ్యాపక బృందం ఆంజనేయులు, రాజేషం, జగన్, గంగాధర్, స్వప్న, అనూష, మౌనిక, రేఖ, రమేష్, బందారపు అజయ్‌కుమార్, లింగారావు, సాంబయ్య, మల్లేశం, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## మంగళపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని మంగళపల్లి గ్రామ పంచాయితి ఆవరణలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల వివక్షత చూపరాదని, చూపితే చట్టపరంగా శిక్షలు ఉంటాయని అన్నారు. అన్ని కుల సామాజిక వర్గాలు సమానంగా స్నేహభావంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, ఎంపిటిసి వెల్మ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేష్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ రాజగోపాల్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, కార్యదర్శి శేఖర్, ఎఎస్సై యూసఫ్, నాయకులు గాండ్ల లక్ష్మణ్, పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త: సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెల 31తో ముగుస్తుండటంతో చందుర్తి మండలం బండపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ సిబ్బందిని మంగళవారం సర్పంచ్ న్యాత విజయ జార్జ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామంలో సేవలందించిన గ్రామస్థాయి ఉద్యోగులను, గ్రామ పంచాయతీ సిబ్బందిని, ప్రభుత్వ ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గడ్డం రవీందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

చిట్యాల రూరల్, జనవరి 30,(ప్రభాతవార్త):



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామశివారులోని జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం పెద్దకాపర్తి గ్రామ శివారుకు రాగానే అదుపుతప్పి రోడ్డు ప్రక్కన చెట్టుకు ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న మధు (32) అనే యువకుడికి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బద్రి అనే మరో యువకుడికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరు ఖమ్మం నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి మహిళ మృతి

నార్కట్‌పల్లి, జనవరి 30 (ప్రభాతవార్త



బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో ,ఒటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెర్వుగట్టు లోని పార్వతమ్మ ఆలయం ఆవరణలో పగిడిమర్రి గ్రామం కనగల్లు మండలానికి చెందిన ఐటికాల కళమ్మ (37) నిద్రిస్తుండగా, ట్రావెల్స్ బస్సు నెం ఏపి29వి9122 ను హైద్రాబాదు మహదుర్ పురకు చెందిన అబ్దుల్ నబి అనే డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో మృతురాలి పై నుండి వెళ్ళగా ఆమె తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినదని తెలిపారు.మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

## పిఆర్‌టియు తెలంగాణ మండల కార్యవర్గం ఎన్నిక

నార్కట్‌పల్లి, జనవరి 30 (ప్రభాతవార్త





పిఆర్‌టియు తెలంగాణ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు.పిఆర్‌టియు తెలంగాణ మండల నూతన మండల గౌరవ అధ్యక్షునిగా గురిజాల నరేందర్, అధ్యక్షునిగా చింత యాదగిరి, ప్ర.కార్యదర్శి జూలకంటి మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చెరుపల్లి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు చిలుముల బాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కందిమళ్ళ కృష్ణారెడ్డి, ప్రజాకార్యదర్శి కొండదల శంకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆదిమళ్ళ మణిరాజు,సిహెచ్ కళాంగాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల తనిఖీలు

**కట్టంగూర్, జనవరి 30,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని టీఎస్ఎండీసీ సిబ్బంది ఇసుక లారీలను మంగళవారం తెల్లవారు జామున కట్టంగూరు వద్ద తనిఖీలు నిర్వహించారు. లారీలకు సంబంధించి ఇసుక ధృవీకరణ పత్రాలను తనిఖీ చేశారు.ఇందులో ఎలాంటి అక్రమ రవాణా నిర్ధారించారు. లేదని అధికారులు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ప్రాజెక్టు ఆఫీసర్ దశరథం, సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలి

......మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్

దేవరకొండ,30జనవరి,(ప్రభాతవార్త):



యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం జరిగిన సమావేశంలో దుర్మార్గంగా వ్యవహరించిన తీరుపై దేవరకొండ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై అధికారం, అహం కారంతో కోమటిరెడ్డి వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. అహంకారంతో అడ్డగోలుగా నోటికి వచ్చినట్లుగా జెడ్పీ చైర్మన్‌పై దుర్భాష లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి కోమటిరెడ్డి ప్రజలు, ప్రజా ప్రతినిధులు అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరిపైన నోరుపారేసుకుంటున్నారని అన్నారు. మొన్నటికిమొన్న రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టమని తన అహంకారాన్ని బయట పెట్టుకున్న మంత్రి సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటలో భాగంగా బిబినగర్ మండలం గూడూరు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్మన్‌పై అదే నోటి దురుసు చూపించారని మండిపడ్డారు. ప్రజా పాలన అన్ని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా ప్రతినిధులకు కూడా గౌరవం లేకుండా నియంతృత్వ ధోరణిలో పని చేస్తుం దన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అరాచకాలను అడ్డుకుని తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ దురహం కారంగా ప్రవర్తిసేనత ఊరుకునేది లేదని ,60లక్షల మంది కార్యకర్తల బలగం ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి అండగా ఉంటుందని, భరోసాగా నిలబడు తుందని రవీంద్రకుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంత దుర్మార్గపూరిత వ్యవహారాలకు దిగినా, ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు అయ్యేదాక కొట్లాడుతామని రవీంద్రకుమార్ వివరించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సాటి ప్రజా ప్రతినిధులకు ఘోర అవమానం జరుగుతుందని, మంత్రి కోమటిరెడ్డి వైఖరి గర్హనీయమన్నారు. జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి మాట్లాడుతుంటే ,మాట్లాడింది చాలదన్నట్లు మంత్రి కోమటిరెడ్డి పోలీసులకు హుకూం జారీ చేసి బలవంతంగా సందీప్‌రెడ్డిని బయటకు పంపిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్యవాదులంతా కోమటిరెడ్డి పోకడలను తీవ్రంగా ఖండించాలని రవీంద్రకుమార్ కోరారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు , నాయకులు వంగాల ప్రతాప్‌రెడ్డి, కంకణాల వెంకట్‌రెడ్డి, హనుమంతు వెంకటేష్ గౌడ్, చింతపల్లి సుభాష్, ముక్కమల్ల బాలయ్య, వల్లపురెడ్డి ,తూం నాగార్జునరెడ్డి,టివిఎన్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కసాని తిరుపతయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహస్రను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల రూరల్, జనవరి 30,(ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొడిగె ప్రభాకర్ గౌడ్ సోదరుడు బొడిగె శివశంకర్ మమత దంపతుల కుమార్తె సహస్ర మొదటి జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేశ్‌గౌడ్, సర్పంచి రత్నం పుష్పనరసింహ, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ కొలను సతీష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు కోయగూర నర్సింహ్మా, బిఆర్ఎస్ మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు మొహమ్మద్ వాజీద్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా కళ్యాణ్ నాయక్

చింతపల్లి (ప్రభాతవార్త):

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జె.కళ్యాణ్ నాయక్ ఫిబ్రవరి ఒకటో తేదీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా చింతపల్లి మండల బీజేపీ నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ్ నాయక్ 2019 శాసనసభ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగ పోటీ చేశారు. వారికీ ఈ పదవి బాధ్యతలు రావడం హర్షించ దగ్గ విషయమని, వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు మురళీధర్‌రావు, కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు రాకేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు అనేక మంది పాల్గొంటున్నారని తెలిపారు.



## డాన్‌బోస్కో కళాశాలలో బాలల సంబరాలు

చండూరు,30జనవరి,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో మంగళవారం చండూరు మున్సిపాలిటీలోని అన్ని విద్యాసంస్థల భాగస్వామ్యంతో యువత,బాలలు ఘనంగా పండుగ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మరియానికేతన్,గీతా విద్యావిద్యాలయం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, గాంధీజీ, సన్‌షైన్,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ రకాల గేమ్స్,స్పోర్ట్స్ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందినవారికి కళాశాల యాజమాన్యం బహుమతులను అందజేసింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి మాట్లాడుతూ డాన్‌బోస్కో పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు విద్యతోపాటు ఆటలు , గేమ్స్‌లో పాల్గొనాలని, క్రీడలు మానసిక , శారీరక ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు.ఈ వేడుకలలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ జన్మదిన వేడులను ఘనంగా నిర్వహించారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి కక్ష సాధింపులు మానుకోవాలి

## జడ్పీటీసీకి క్షమాపణ చెప్పాలి

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ నేతలపై కక్ష సాధింపులు మానుకోవాలని, తప్పుడు జీవో పత్రాన్ని చూపించి మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్‌ను అవమానపరిచినందుకు భేషరతుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు మాట్లాడుతూ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వేధికపైకి జడ్పీటీసీని పిలవకుండా కక్ష సాధింపుతో జడ్పీటీసీలకు సీటు కేటాయించాలని జీవో లేదని 1991లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తప్పుడు జీవోను చూపించి పోలీసుల చేత నెట్టించడం ప్రజాస్వామ్యాన్ని, జడ్పీటీసీని అవమానపరిచారని మండిపడ్డారు. రాష్ట్రంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో లేనటువంటి జీవో కేవలం మానకొండూర్ మాత్రమే పరిమితమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలను పార్టీలకు అతీతంగా గౌరవిస్తుంటే, మానకొండూర్ ఎమ్మెల్యేకు జీవోపై అవగాహన లేకుండా మాట్లాడడం సరైనది కాదన్నారు. ఎమ్మెల్యే కోసమే రాజకీయ్యాల్లోకి కవ్వంపల్లి వచ్చారని ప్రజలకు సేవచేసే ఉద్దేశం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలంగాణ ఉధ్యమం కోసం పోరాటం చేసి ప్రజలకు సేవచేసే వ్యక్తి రసమయి అని నియోజకవర్గ ప్రజలు రెండుమార్లు గెలిపించారిన గుర్తుచేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి చూపించే జీవోను రాష్ట్రంలో ఎంతమంది పాటిస్తున్నారో చెప్పాలన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికలవేళ అప్పుడే పార్టీలని, తర్వాత పార్టీలకు



అతీతంగా పనిచేయడమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే పలువురు ఎంపీపీల మాటలు నమ్మి దేవంపల్లి, ఊటూర్ సొసైటీ చైర్మన్‌ల పై అవిశ్వాసం పెడితే ఏమైందని, చివరికి బిఆర్ఎస్ నేతల పంతం నెగ్గిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వందరోజులు నెరవేర్చకుంటే బిఆర్ఎస్ సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులను గౌరవించామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రతిపక్షాలపై కక్షసాధింపులు మానుకోకపోతే సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈసమావేశంలో జడ్పీటీసీలు శేఖర్‌గౌడ్, సిద్ధం వేణు, శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, భూమయ్య, పడాల సతీష్, గోపిశ్వర్‌రెడ్డి, సిరిశెట్టి రాజేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.




# పెగడపల్లిలో మహాత్మగాంధీ వర్ధంతి

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మహాత్మ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది సంపత్, మమత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్పొరేటర్‌పై రౌడీషీట్ ఓపెన్

## బీఆర్ఎస్ కార్పొరేటర్‌పై రౌడీషీట్ ఓపెన్

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ కార్పొరేటర్ జంగిలి సాగర్‌పై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఐదు క్రిమినల్ కేసుల్లో నింధితునిగా ఉన్న సాగర్‌పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ పోలీసులు ప్రకటించారు. రిటైర్డ్ టీచర్‌కు చెందిన భూమిని సేఫ్‌గా ఉంచాలంటే రూ.40లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన సాగర్ ఆ రహదారి మధ్యలోంచి రోడ్డును కూడా వేయించాడని, దీంతో సదరు భూమి యజమాని సాగర్‌తో రాజీ కుదర్చుకునేందుకు తలొగ్గాల్సి వచ్చింది. ఈ క్రమంలో సదరు రిటైర్డ్ ఉపాధ్యాయని నుండి రూ.10లక్షలకు ఒప్పందం కాగా అందులో రూ.2లక్షలు అతని కూతురు అకౌంట్‌కు బదిలీ చేసిన బాధితుడు మిగతా రూ.8లక్షలు నేరుగా ఇచ్చానని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. సాగర్ డబ్బు డిమాండ్ చేసినప్పటి వీడియో కూడా పోలీసులకు బాధితుడు అందజేడని, ఈ క్రమంలో సాగర్‌ను కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేయగా కోర్టు అతన్ని జ్యుడిషియ్ రిమాండ్‌కు పంపిందని, అయితే పలు ఆరోపణలు ఎదుర్కొన్న సాగర్‌పై ఇప్పటికే ఐదు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో అతనిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని పోలీసు అధికారులు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జంగిలి సాగర్‌పై క్రైం నెంబర్ 515/2011లో సెక్షన్ 447,186 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ, క్రైం నెంబర్ 90/2022లో సెక్షన్427,290,324 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ, క్రైం నెంబర్ 164/2023 సెక్షన్ 147,148,452,427 ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ, క్రైం నెంబర్ 31/2024,యు/ఎస్ 447,427,386,506 ఐపీసీ, క్రైం నెంబర్ 35/2024, యు/సెక్ 386, 506 ఐపీసీలలో కేసు నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు. పోలీస్ మాన్యువల్ నెం.600-1 ప్రకారం రౌడీ షీట్ ఓపెన్ చేశామని కరీంనగర్ రూరల్ ఏసీపీ తాండ్ర కర్ణాకర్ రావు తెలిపారు.

# రోడ్డు భద్రతపై అవగహన

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



పెగడపల్లి మండలంలోని నంచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో రోడ్డు భద్రతపై జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు పెగడపల్లి ఎస్ఐ సతీష్ విద్యార్థులకు మంగళవారం అవగహన కల్పించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధను, పాటించవల్సిన నియమాలు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారధ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది సంపత్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్‌లో కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

కరీంనగర్ కీమషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా మంగళవారం కరీంనగర్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ.. ఈ స్పెషల్ డ్రైవ్ నందు నెంబర్ ప్లేట్లు లేని, ట్యాంపరింగ్ చేయబడిన, రిజిస్ట్రేషన్ కానీ వాహనాలను గుర్తించి వారిక ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 75పైగా ద్విచక్ర వాహనాలను గుర్తించి పట్టుకున్నామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఇకపై నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని



కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు, సాగర్, శ్రీకాంత్‌లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్దిలో ఉచిత వైద్య శిభిరం

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో కరీంనగర్‌కు చెందిన సన్‌షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మిసాయికుమార్, ఎంపీటీసీ రుద్రవరం పద్మాప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే ఉచిత వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిభిరంలో బిపి, షుగర్, గుండె పరీక్షలు నిర్వహించి ఉచితంగా 150మందికి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజల కోసం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించిన సన్‌షైన్ హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ పక్షాన సర్పంచ్, ఎంపీటీసీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శిరీష, కోఆర్డినేటర్ వెంకటేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం రూపు నారాయణ పేట గ్రామంలో ఎస్‌డిఎఫ్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు 30 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత రహదారులను అలాగే డ్రైనేజీ నిర్మాణాలను మంగళవారం పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎవరికి ఎలాంటి ఆపదలు వచ్చిన నాకు తెలపాలని పార్టీలకతీతంగా నేను పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని, నేను మీ అందరి వాడినని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, ఎంపిటిసిలు రాగిడి రవీందర్ రెడ్డి, తిప్పారపు శారద సంపత్, ఆళ్ళ సుమన్ రెడ్డి, నీర్ల శ్రీనివాస్, కట్కూరి సమ్మిరెడ్డి, వంగ శ్రీనివాస్, రెడ్డి రజనీకాంత్, కంకణాల భాస్కర్ రెడ్డి, పడాల రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రౌత్ మనోజ్, క్రాంతివీర్, గడిగొప్పుల సంతోష్, అల్లం సతీష్, రాచర్ల రాకేష్, దాసరి కోటి, విజేందర్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మోటార్ సైకిల్ నుండి పడి ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామ శివారులో ఈనెల 29న సుమారు రాత్రి 9 గంటల సమయంలో ముగ్గురు యువకులు ఒకే మోటార్ సైకిల్ పై వెళ్తుతుండగా మోటార్ సైకిల్ ను అజాగ్రత్తగా అతివేగంగా నడిపి కింద పడడంతో గోపరపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. మృతదేహాలను సుల్తానాబాద్ సిఐ జగదీష్ పరిశీలించి జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గోపరపల్లి గ్రామానికి చెందిన దాసరి వంశీకృష్ణ రెడ్డి(20) తండ్రి నరసింహా రెడ్డి, ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. పెగడపల్లి గ్రామానికి చెందిన జీల మహేష్



అని దాసరి నరసింహా రెడ్డి గోపరపల్లి గ్రామం అను అతని ఫిర్యాదు మేరకు మోటార్ సైకిల్ ను అజాగ్రత్తగా అతివేగంగా నడిపి ప్రమాదానికి కారణమైనటువంటి పసిడ్ల సంజయ్ సుగ్లంపల్లి గ్రామస్తుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, జనవరి 30, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ రవీందర్ అన్నారు. మండలంలోని మమ్మదాపురం, మల్లంపల్లి పాఠశాలలో మంగళవారం ఆర్‌బిఎస్‌కే బృందం నర్సంపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో మార్త, మెచ్ఈవో లీల, ఫార్మసిస్టు దివ్య, అన్నపూర్ణ రమేష్ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న హుండీ ఆదాయం 30 లక్షల 77,643

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం హుండీలను మంగళవారం పరిశీలకులు, దేవాదాయ శాఖ పెద్దపల్లి పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో విప్పి లెక్కించగా రూ. 30,77, 643 వచ్చాయని ఆలయ ఈవో బి. సదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సుజాత, ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బత్తుల రమేష్, చింతం వెంకటస్వామి, చింతం మొగిళి, రౌతు స్వర్ణ లత, రాపర్తి మల్లేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవాలయం సిబ్బంది, వాసవి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా మధుసూదన్‌రెడ్డి

చెన్నారావుపేట, జనవరి 30, ప్రభాతవార్త



కాంగ్రెస్ అనుబంధ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చెన్నారావుపేటకు చెందిన సాదు మధుసూదన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ద్వారా నియామకపు పత్రాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, కిసాన ్ సెల్ మండల అధ్యక్షుడు కడ్దూరి సంపత్‌రెడ్డిలు ఆయనకు అందించారు. ఈ మేరకు చెన్నారావు పేటలో స్థానికులు మధూసూదన్‌రెడ్డిని శాలు వా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా ఉన్న కిసాన్‌సెల్ ఎంతో పటిష్టమైందన్నారు. రైతులకు అనుబంధంగా పని చేయడం సంతోషమన్నారు. త్వరలోనే మండల స్థాయి, గ్రామస్థాయిలో కిసాన్ సెల్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి పటిష్టం చేస్తామన్నారు. రైతుల పక్షాన నిలిచి వారి సమస్యలు ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డికి, జిల్లా అధ్యక్షుడికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### సీనియర్ నాయకుడికి సన్మానం..

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొసైటి మాజీ చైర్మన్ సాదు కొమురారెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నాటి నుండి నేటి వరకు పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి చేసిన కృషి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, నాయకులు ఆవుల రాములు, దోని కమలమ్మ, ఈర్యనాయక్, మెంతుల రమేష్, మాచర్ల ఎల్లగౌడ్, లక్కవిజయ్ తదితరులు, గొల్లెపెల్లి మల్లస్వామి పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

నర్సంపేట,జనవరి 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్, తెలంగాణ,వరంగల్ జిల్లా శాఖ పక్షాన మంగళవారం నర్సంపేట సబ్ ట్రెజరీ కార్యా లయంలో 2024 డైరీ,వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్‌లను ఎటిఓ బెనర్జీ, ఆడిటర్ విష్ణు కుమార్‌లు ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఎటిఓ బెనర్జీ మాట్లాడుతూ తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వెంట వెంటనే పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఇన్కమ్ ట్యాక్స్ విషయంలో సభ్యుల అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం కార్యకర్తల సమా వేశం జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన నిర్వహించగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు హెల్త్ కార్డులు, కార్పొరేట్ హాస్పి టల్స్‌లో వర్తింప చేయాలని స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు వర్తింప చేస్తూ పెన్షనరి మెనిఫిట్స్ కల్పించాలని బకాయి పడ్డ మూడు డిఎలను ప్రకటించాలని, కమ్యూటేషన్ పిరీయడ్‌ను 12 సంలకు తగ్గించాలని పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యన్.సదానందం, ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కేశోజు లక్ష్మయ్య, బ్లూ చిఫ్ హనుమకొండ మేనేజర్ లింగాల రఘుపతి, ఖిలా వరంగల్ యూనిట్



అధ్యక్షులు నరసింహరాములు, సభ్యులు అంబటి రాజెలు, కక్కెర్ల కృష్ణమూర్తి, అక్కపెల్లి శ్రీనివాస్, కడారు సత్యనారాయణ, అంబారెడ్డి బందెల రామ స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జనవరి 28న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సంపేటలో కలిసి చదువుకున్న విద్యార్థినిలు 37 సంవత్సరాల తరువాత అంత కాకతీయ హరిత హోటల్ బ్యాంకేట్ హాల్‌లో కలుసు కున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకొవడంలో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీ యంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు సవన్ మూధుబై చార్యులు తెలుగు అధ్యాపకులు(85 సం.)ను పూర్వ విద్యార్థులు అందరూ కలిసి కాకతీయ



హరిత హోటల్ బ్యాంకేట్ హాలులో జరిగిన సమావేశంలో సన్మానించారు.సాయంత్రం వరకు సందడిగా గడిపారు.విద్యాబుద్దులు నేర్పిన గురువును,తోటి మిత్రులను ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకు న్నారు.గురువును శాలువా, మెమోంటోలతో సన్మానించారు.నాటి జ్ఞాపకాలను నెమరువేసుకు న్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులందరూ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మనువాద మతోన్మాదం

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

మోడి బిజెపి ప్రభుత్వ పాలనలో దేశ ప్రజాస్వామ్యం, వ్యక్తి స్వేచ్ఛ, హక్కులు పెను ప్రమాదంలో ఉన్నాయని, ఎన్నికల లబ్ధి కోసం ఫాసిజాన్ని రెచ్చగొడుతూ మళ్లీ అధికారాన్ని చేపట్టేందుకు బిజెపి మోడి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) పిలుపు మేరకు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ముంచుకొస్తున్న మతోన్మాధ మనువాద ముప్పు లౌకిక శక్తుల పాత్ర అనే అంశంపై స్థానిక ఓంకార్ భవన్‌లో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. దీనికి విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జాతీయోద్యమ నేత గాంధీజీని చంపిన గాడ్సేను దేశభక్తుడిగా చిత్రీకరిస్తూ భారత ప్రజాస్వామ్యాన్ని బిజెపి మోడి ప్రభుత్వం అపహాస్యం పాలు చేస్తున్నదని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని మనువాద రాజ్యాంగంగా మార్చేందుకు ఫాసిజమును పెంచి పోషిస్తున్నదని ఈ క్రమంలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన మోడి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తూ దేశ సంపదను ఆదాని అంబానీ లాంటి కార్పొరేష్ల కట్టబెడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారాన్ని కాపాడుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని మళ్లీ మోడి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశ ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదం వాటిల్లుతుందని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు లౌకిక శక్తులు అప్రమత్తంతో ముందుకు సాగాలని



బిజెపి మోడి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్‌డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి, ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు నాగెల్లి కొమురయ్య, బిఎల్ఎఫ్ వరంగల్ తూర్పు కన్వీనర్ ఐతం నగేషన, ఏఐసిటియు జిల్లా నాయకుడు ఎగ్గెని మల్లికార్జున్, యువజన సంఘం నగర నాయకుడు పరిమళ గోవర్ధన్ రాజు, ఏఐఎఫిడబ్ల్యూ నగర నాయకులు అన్నెబోయిన ప్రేమలత, అంగడి అనూష, ఓరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# జంతు సంరక్షణపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్‌ను, కుక్క కాటుకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రంను ఆవిష్కరించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జంతు సంరక్షనకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కల్యాణ మండలినిని స్థాపించిందని, వీధి కుక్కలు, జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. వీధి కుక్కలను చంపుట, వేరే ప్రాంతాలకు తరలించుట, హింసించుట నేరమని, జంతు సంరక్షణ కొరకు సేవ చేసే వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి, జడ్పిటిసి మధ్య మాటల యుద్ధం

**- తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని జడ్పిటిసి**

**- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని మంత్రి**



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమ వేదికపై మంత్రి, జడ్పిటిసిల మధ్య మాటల యుద్ధం జరిగింది. మంగళవారం దుమాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహారీ గోడ, ప్రగతి భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమ వేదికపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జడ్పిటిసి చీటీ లక్ష్మణ రావు పాల్గొన్నారు. కార్యక్రమం మధ్యలో అందరూ చూస్తుండగానే ఈ మాటల యుద్ధం చోటు చేసుకుంది. మొదటగా జడ్పిటిసి చీటీ లక్ష్మణ రావు మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులు తమ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని గుర్తు చేయగా, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలుగజేసుకొని అందరూ అబద్ధం ఆడుతున్నారని అనుకున్న కానీ ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు కూడా అసత్యం మాట్లాడుతున్నాడని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందని సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. వీరి మాటల యుద్ధంను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారిని సముదాయించగా, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన ప్రసంగాన్ని ప్రారంభించి, కొనసాగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులున్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించి అమరులైన వారి త్యాగాలు మరిచిపోలేనివి

**- అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్**



**కరీంగనర్, ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిక అమరులైన వారి త్యాగాలను గుర్తిస్తూ భావితరాలకు తెలియజేయడం మన బాధ్యత అని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అమరవీరుల సంస్మరణ దినోత్సవం అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ధృడ సంకల్పంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించి అమరులైన అమర వీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30న అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందని అన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి త్యాగం చేసి అమరులుగా నిలిచారని, వారి త్యాగాల ఫలితాలను నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏఓ సుధాకర్, సిబ్బంది, అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించినప్పుడే గ్రామాల అభివృద్ధి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** గ్రామాలకు మౌలిక వసతులు కల్పిస్తేనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆయన అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి,మల్యాల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేశారు. అంకంపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ భవనానికి అండ్ ఎంజీఎన్ఆర్ఈజిఎస్ నిధులు 19 లక్షల రూపాయలతో పలు సీసీ రోడ్లను,మండలంలోని మల్యాల గ్రామంలో 10 లక్షల రూపాయలతో మహిళా భవనానికి,30 లక్షల రూపాయలతో పలు సీసీ రోడ్లను,డిఎంఎఫ్‌టి నిధులు 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవన మిగులు పనులకు,ప్రహారీ గోడ,పలు సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం,మడిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. హుస్సేన్మియా వాగు ఒడ్డున ఉన్న శివుని విగ్రహాన్ని దర్శించుకుని అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రైతుల సాగునీటికి ఇబ్బందులు ఇబ్బందులు లేకుండా చూస్తామని,యాసంగిలో వడ్ల కటింగ్ లేకుండా ధాన్యం కాంటాలు వేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామపంచాయతీ నిర్మాణం కోసం రెండు గుంటల భూమిని వారి తల్లిదండ్రుల పేరు మీద విరాళంగా అందజేసిన వేల్పుల నారాయణ,వేల్పుల వెంకన్నలను పూలమాలలు,శాలువాలతో సర్పంచ్ ఆకుల చిరంజీవితో కలిసి సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జహీర్ పాషా,ఎంపిడివో రామ్మోహన్ ఆచారి,మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, లంక రాజేశ్వరి సది,తుల మనోహర్‌రావు,ఎండీ మునీర్, కలీం, సజ్జు, రణవేని శ్రీనివాస్,కొత్తురి మొండయ్య,పనాస మల్లయ్య, మెడి అశోక్, ఎంపీపీ,స్థానిక జెడ్పిటిసి,కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేలా ప్రయోగాలను వివరించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ఎన్టీపీసీ, ఫర్టిలైజర్ సిటీలోని జడ్పిహెచ్ఎస్‌లను సందర్శించిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థులో పాఠ్యాంశం పట్ల ఆసక్తి పెంపొందించేలా ప్రయోగాలను వివరించాలని, జీవ శాస్త్ర వర్క్‌షాప్‌లోని అంశాలు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్టీపీసీ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మహేంద్ర టెక్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జీవ శాస్త్ర వర్క్‌షాప్‌ను సందర్శించారు. అనంతరం పాలకుర్తి మండలంలోని ఫర్టిలైజర్ సిటీ పాఠశాలను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులకు అందుతున్న బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ఫర్టిలైజర్ సిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, జీవిత లక్ష్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రతి రోజూ పాఠశాల తరగతులకు అదే విధంగా ప్రత్యేక తరగతులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సైతం తప్పనిసరిగా పాఠశాలలో నిర్వహిస్తున్నప్రత్యేక తరగతులకు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట మహేంద్ర టెక్ ప్రతినిధి డాక్టర్ రేవతి బృందం, జిల్లా అకాడమిక్ ఇన్‌ఛార్జి పిఎం షేక్, ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజ్, ఫర్టిలైజర్ సిటీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విమలా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమర యోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాలను స్మరించుకొని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతిపితి మహాత్మ గాంధీజి వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మ గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని, గాంధీజీ స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని, పలు ఉద్యమాలు చేశారని అన్నారు. స్వాతంత్ర సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, వారి ఆశయాలను, విలువలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఆదర్శవంతంగా ముందుకు నడవాలని అధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.